మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944

vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 48 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | సోమవారం 17 ఫిబ్రవరి 2025 | వెల : 2-00

## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

**మా సీఎం చంద్రబాబు నూతన పాలసీని తీసుకొచ్చారు**

**దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత**



**స్వర్ణసాగరం న్యూఢిల్లీ**

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ - మిగతా 3లో



## కూలిన బతుకులు!

- 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని
- ఆఫ్రికా దేశం మాలిలో దుర్ఘటన
- ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు
- తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు

## ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే

- ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కూటమి నేతలకు ఏం చెప్పారంటే..
- కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలి
- 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలి
- కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలి



**స్వర్ణసాగరం అమరావతి:**

ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని, కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని, ఆ దిశగా ఇప్పుడూ ముందుకెళ్లాలని కోరారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. - మిగతా 3లో

## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర..



- బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఫిక్స్
- ఢిల్లీ కొత్త సీఎం ఖరారు నేడే!
- రేసులో ముందున్న యువనేత
- ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోన్న హైకమాండ్

## భారత్‌కు అమెరికా భారీ షాక్!

- భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహణలో ఉంది
- ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు.



## రైళ్ల పేర్లలో గందరగోళం వల్లే!



- ఢిల్లీలో తొక్కిసలాటకు కారణమిదే!..
- రైలు రాకపై ప్రకటనతో ప్రయాణికుల తికమక
- 14వ ప్లాట్‌ఫాం నుంచి 16వ ప్లాట్‌ఫాంకు..
- ఒక్కసారిగా పరుగులు తీయడంతో తొక్కిసలాట
- 18కి చేరిన మృతులు.. 12 మందికి గాయాలు

## వంశీ బ్యారక్‌కు పరదా!



**విజయవాడ జిల్లా జైలులో భద్రతా చర్యలు**
**నేడు 164 వాంగ్మూలం నమోదుకు న్యాయాధికారి ముందుకు సత్యవర్ధన్**
**రేపు వంశీతో జగన్ ములాఖత్?**

**స్వర్ణసాగరం విజయవాడ**

విజయవాడలోని జిల్లా జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ బ్యారక్‌కు అధికారులు పరదాలు కట్టినట్లు తెలిసింది. వాంగ్మూలం ముదునూరి సత్యవర్ధన్‌ను న్యాయాధికారి ముందు సోమవారం ప్రవేశపెట్టడానికి పోలీసులు రంగం సిద్ధం చేశారు. వంశీ భద్రతా చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో న్యాయస్థానం రిమాండ్ విధించగా, జైలు అధికారులు ఆయనకు ఒకటో నంబరు బ్యారక్‌లో గదిని కేటాయించారు. అందులో ఉన్న వంశీ ఇతర ఖైదీలకు కనిపించకుండా కటకటాల వద్ద పరదా కట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇతర ఖైదీలెవరూ వంశీ ఉన్న బ్యారక్ వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. బ్యారక్ వద్ద ఉన్న సీసీ కెమెరాల ద్వారా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

కోర్టుకు సత్యవర్ధన్

ప్రణాళికలతో ఆయన అనుచరులు తనను బెదిరించి కిడ్నాప్ చేశారని, టీడీపీ కార్యాలయంపై జరిగిన కేసులో తనకు సంబంధం లేదని చెప్పించారని సీఆర్పీసీ 161 ప్రకారం సత్యవర్ధన్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. ఈ వాంగ్మూలాన్ని సీఆర్పీసీ 164 కింద న్యాయాధికారి ముందు చెప్పాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి పోలీసులు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు లేఖ రాశారు. సత్యవర్ధన్ నుంచి 164 వాంగ్మూలాన్ని నమోదు చేసుకునేందుకు కోర్టును కేటాయించాలని పేర్కొన్నారు. దీనిపై సీఎంఎం కోర్టు సోమవారం నిర్ణయం తీసుకుని కోర్టును కేటాయించే అవకాశాలు ఉన్నాయి.

**వంశీతో జగన్ ములాఖత్ రేపు?**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మంగళవారం విజయవాడలోని జిల్లా కారాగారానికి రానున్నారు. రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీని ఆయన పరామర్శిస్తారని తెలిసింది. ప్రస్తుతం జగన్ బెంగళూరులో ఉన్నారు. ఆయన మంగళవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా గాంధీనగర్‌లోని జైలుకు వెళ్తారని సమాచారం.

# అమ్మ ఆస్తులు.. పూర్తయిన అప్పగింతలు



**బెంగళూరు :** తమిళనాడు మాజీ సీఎం, ప్రముఖ సినీ నటి జయలలితకు సంబంధించిన ఆస్తులు, ఆస్తి పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అందించే ప్రక్రియ శనివారం పూర్తయిందని కర్ణాటక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ జవళి వెల్లడించారు. ఈ కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు, ఆస్తులను భద్రపరచడంతోపాటు సిబ్బంది నియామకం తదితర అంశాలకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.13 కోట్లు కర్ణాటకకు అందాయని తెలిపారు. జయలలితకు చెందిన 27 కిలోల బంగారంతోపాటు వజ్రాభరణాల్లో 1.5 కిలోల పుత్తడి కత్తి సైతం ఉందని వివరించారు. ఇక పొలాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులతోపాటు11,300 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీలు, 8 వీసీఆర్‌లు, 740 జతల పాదరక్షలు, 610 వెండి వస్తువులు, 27 కిలోల బంగారు ఆభరణాలు ఆ జాబితాలో ఉన్నాయని వివరించారు. 7,040 గ్రాముల 468 వజ్రఖచిత బంగారు ఆభరణాలతో కలిపి మొత్తం 1606 వస్తువులను ట్రంకు పెట్టెల్లో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైందని చెప్పారు. శనివారానికి ఆ రాష్ట్ర అధికారులు సరిచూసుకోవడంతో న్యాయసంబంధ వ్యవహారం పూర్తయిందని తెలిపారు. తమిళ ప్రజల ఆరాధ్య దైవం అమ్మగా జయలలిత ఖ్యాతి పొందారు. 2016 డిసెంబర్‌లో ఆమె తీవ్ర అనారోగ్యంతో చెన్నై అపోలో ఆసుపత్రిలో మరణించారు. అయితే పలుమార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేశారు. అక్రమాస్తుల కేసులో ఆమె జైలుకు సైతం వెళ్లారు. ఆమె పాలనలో ఈ కేసులపై ప్రభావం చూపే అవకాశముందని డీఎంకే భావించింది. అందులో భాగంగా ఈ కేస్ను కర్ణాటకలోని పరప్పన్ అగ్రహారానికి బదిలీ చేశారు. నాటి నుంచి ఈ కేసు అంతా అక్కడి న్యాయ స్థానంలోనే సాగింది. అయితే జయలలిత ఆస్తులు తమకు చెందాలంటూ.. ఆమె వారసులం తామేనంటూ పలువురు బంధువులు న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించారు. కానీ జయలలిత ఆస్తులు తమిళనాడు ప్రభుత్వానికి చెందాలంటూ న్యాయస్థానం స్పష్టమైన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో పరప్పన్ అగ్రహారంలోకి న్యాయ స్థానంలో ఉన్న ఆమెకు సంబంధించిన స్థిర, చర ఆస్తులకు.. ఆరు ట్రంక్ పెట్టల మధ్య తమిళనాడు అధికారులకు.. కర్ణాటక న్యాయ స్థానం.. ఆ రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో అందజేశారు. భారీ భద్రత నడుమ జయలలిత ఆస్తులను తమిళనాడుకు తరలించారు.

## రైళ్లు రద్దు కాలేదు, ఫ్లాట్‌ఫాం మార్చలేదు...

# తొక్కిసలాటపై రైల్వే శాఖ వివరణ




**న్యూఢిల్లీ:** రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది ప్రయాణికులు మరణించానికి దారితీసిన కారణాలపై భిన్న కథనాలు వినిపిస్తుండటంపై రైల్వే శాఖ వివరణ ఇచ్చింది. ఏ ఒక్క రైలును రద్దు చేయలేదని, ఫ్లాట్‌ఫాం మారుస్తున్నట్టు ఎలాంటి ప్రకటన కూడా చేయలేదని తెలిపింది. ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు 14వ నెంబర్ ఫ్లాట్‌ఫాం మీదకు భారీ సంఖ్యలో ప్రయాణికులు గుమిగూడటంతో ఊహించని విధంగా తొక్కిసలాట చోటుచేసుకుందని నార్తరన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ తెలిపారు. "షెడ్యూల్డ్ రైళ్ల ఫ్లాట్‌ఫాంలను మారుస్తూ మేము ఎలాంటి ప్రకటన చేయలేదు. రైళ్లను కూడా రద్దు చేయలేదు. నిజానికి రద్దీకి అనుగుణంగా సాయంత్రం సమయంలో 5 నుంచి 6 ప్రత్యేక రైళ్లు కూడా వేశాం" అని ఉపాధ్యాయ్ తెలిపారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌కు పెద్దఎత్తున ప్రయాణికులు తరలివస్తుండటంతో ఢిల్లీ నుంచి ప్రయాగరాజ్‌కు 350 నుంచి 400 రైళ్లు నడుపుతున్నామని చెప్పారు. అయితే ప్రమాద (తొక్కిసలాట) సమయంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఫ్లాట్‌ఫాం 14 నుంచి 12కు ఫుట్‌బ్రిడ్జి మీదుగా కదులుతుండటంతో అనూహ్యంగా తొక్కిసలాట చోటు చేసుకుందన్నారు. కాగా, ఫ్లాట్‌ఫాం 14, 15కు దారితీసే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మెట్ల మీద నుంచి ఒక ప్రయాణికుడు జారి పడటం, వెనుకనున్న వాళ్లు అతనిపై పడటంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పిందని, ఘోర విషాదం చోటుచేసుకుందని రైల్వే అధికారులు తెలిపారు. రైళ్లు బయలుదేరడంలో జరిగిన జాప్యం, ప్రతి గంటకు 1,500 టిక్కెట్ల అమ్మకాలతో రైల్వేస్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ నెలకొని ప్రయాణికుల్లో గందరగోళం నెలకొన్నట్టు మరికొన్ని వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, తొక్కిసలాట ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు రైల్వే శాఖ ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌లను, ఇతర డాక్యుమెంట్లను పరిశీలిస్తోంది. త్వరలోనే నివేదికను సమర్పించనుంది. దీనితో పాటు మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష చొప్పున పరిహారం ప్రకటించింది.

# భారత్‌కు అమెరికా భారీ షాక్!



భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన అలా ముగించి ఇలా వచ్చారో లేదో.. భారత్‌కు ట్రంప్ భారీ షాకిచ్చారు. భారత్, బంగ్లాదేశ్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహిస్తున్నారు. ఎలోన్ మస్క్ సూచన మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు. పర్యటన సమయంలో ఇద్దరు నేతలు అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేసేలా ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి కేటాయించే 21 మిలియన్ల డాలర్లను, బంగ్లాదేశ్ రాజకీయాల్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన 29 మిలియన్ల డాలర్ల మొత్తాన్ని తగ్గించాలని అమెరికా నిర్ణయించినట్లు ఎలోన్ మస్క్ ప్రభుత్వ సామర్థ్య విభాగం డోజ్ ఆదివారం ప్రకటించింది. ఇదే విషయాన్ని డోజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, డొనాల్డ్ ట్రంప్‌ని ప్రధాని మోదీని కలిసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మరోవైపు బంగ్లాదేశ్‌లో, రాజకీయ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పాలనను మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అమెరికా ఆదేశానికి 29 మిలియన్ డాలర్లను కేటాయిస్తుండేది. తాజాగా ఆ నిధుల కేటాయింపుల్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. హింసాత్మక నిరసనల మధ్య షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని సైన్యం గద్దె దించడంతో దేశం రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. హసీనా భారత్‌కు వచ్చిన తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నప్పటికీ, రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అమెరికా ప్రభుత్వం తన విదేశాంగ విధాన వ్యూహాల్లో భాగంగా వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, పాలన కార్యక్రమాలకు తరచుగా నిధులు సమకూరుస్తుంది. అలా భారత్‌లో ఓటింగ్ శాతం పెరగడానికి డబ్బు ఖర్చు చేస్తుంది. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకుంటుంది. భారత్‌లాంటి ప్రజాస్వామ్య దేశాల్ని ప్రోత్సహించడం ద్వారా చైనా వంటి దేశాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

## ఈ తప్పు మరో చోట జరగకూడదు.. ఢిల్లీ తొక్కిసలాట తర్వాత ఆ పని చేస్తున్న రైల్వే శాఖ..



ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ఎంతమంది తమ అయినవారిని కోల్పోయారో తెలియదు. ప్రస్తుతం, తొక్కిసలాట ఎలా జరిగింది. ఏ నిర్లక్ష్యం వల్ల ఈ దుర్ఘటన జరిగిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తొక్కిసలాటలో ఉన్న వారిలో 90 శాతం మంది మహా కుంభమేళా కోసం ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న వారే. ఇప్పటికే మహాకుంభమేళా చుట్టుపట్ల వేలాది వాహనాలు నిలిచిపోయాయి. 15 నిమిషాలు వెళ్లాల్సిన దూరానికి కూడా దాదాపు 3 గంటలు పడుతోంది. ఇంత ట్రాఫిక్ ఉన్నప్పటికీ భక్తుల రద్దీ పెరుగుతుందే తప్ప తగ్గటం లేదు. త్రివేణి సంగమంలో భక్త సంద్రాన్ని నియంత్రించేందుకు యూపీ ప్రభుత్వం ఒక పక్క చర్యలు తీసుకుంటుంటే, మరో పక్క రైల్వే శాఖ కూడా అప్రమత్తమైంది. గత నెల జనవరి 13న ప్రారంభమైంది మహాకుంభమేళాలో ఇప్పటివరకూ 50 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నాలు చేశారు. ఫిబ్రవరి 26 చివరిరోజు కావడంతో ప్రయాగ్‌రాజ్‌కు జనప్రవాహం ఆగటం లేదు. వేలాది వాహనాలు త్రివేణి సంగమం వైపు కదలుతున్నాయి. దీంతో ప్రయాగ్‌రాజ్ పొరుగు నగరాల్లోనూ భారీ ట్రాఫిక్ నెలకొంది. ప్రయాగ్‌రాజ్ సరిహద్దులో ఉన్న మధ్యప్రదేశ్‌లోని రేవాలో కూడా వాహనాల సంఖ్య గత 24 గంటల్లో విపరీతంగా పెరిగింది. ఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట ఘటనలో శనివారం 18 మంది చనిపోవడంతో ట్రాఫిక్ మరింత పెరిగింది. దీంతో ఉత్తరప్రదేశ్, బీహార్‌లోని వివిధ రైల్వే స్టేషన్లలో అలర్ట్ ప్రకటించారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ మహా కుంభమేళా వ్యవధిని పొడిగించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. గత సంవత్సరాల్లో మహా కుంభమేళా 75 రోజులు కొనసాగిందని, ప్రస్తుత షెడ్యూల్ తక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై అధిక సంఖ్యలో భక్తులు ఉన్నారని వారందరికీ పుణ్యస్నానాలు స్నానాలు చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## కూలిన బతుకులు!



ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కొలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది. మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

## మహాకుంభమేళాపై లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** మహాకుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహాకుంభమేళాకు అసలేమైనా అర్థం..పర్థం ఉందా..?అది ఓ అర్థం లేని వ్యవహారం' అని లాలూ అన్నారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం చెందడం దురదృష్టకరమని వ్యాఖ్యానించే సందర్భంలో లాలూ మహా కుంభమేళాపై ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వేశాఖ విఫలమవడం వల్లే న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగిందన్నారు. రైల్వే మంత్రి దీనికి పూర్తిగా బాధ్యత వహించాల్సిందేనన్నారు.అయితే మహాకుంభమేళాపై లాలూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యాఖ్యలు హిందువులపై ఆర్జేడీ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని బీహార్ బీజేపీ చీఫ్ మనోజ్‌శర్మ అన్నారు. బిహార్ ఎన్నికలు వస్తున్న వేళ ఓ వర్గం వారిని బుజ్జగించేందుకే లాలూ మహాకుంభమేళాను టార్గెట్ చేశారని శర్మ మండిపడ్డారు.

## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర



న్యూఢిల్లీ:ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్నదానిపై సస్పెన్స్‌కు తెరపడనుంది. సీఎం పేరును సోమవారం(ఫిబ్రవరి17) జరిగే బీజేపీ కీలక నేతలో భేటీలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎంగా ఎవరిని నిర్ణయించాలన్నదానిపై బీజేపీ హైకమాండ్ ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోంది. దీనిపై పార్టీ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే సీఎం ఎవరన్నది బయటికి పొక్కకుండా బీజేపీ నేతలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఈ విషయంపై ఎవరూ నోరు విప్పకుండా అధిష్టానం స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు చెబుతున్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌పై విజయం సాధించిన పర్వేష్‌వర్మకే ఢిల్లీ సీఎంగా ఎక్కువ అవకాశాలున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పర్వేష్‌వర్మతో పాటు ఢిల్లీ మాజీ ప్రతిపక్షనేత విజేందర్‌గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ చీఫ్ సతీష్ ఉపాధ్యాయ,ఢిల్లీ బీజేపీ జనరల్ సెక్రటరీ ఆశిష్ సూద్,ఆర్‌ఎస్‌ఎస్ నేత జితేంద్ర మహాజన్ పేర్లు సీఎం రేసులో పరిశీలనలో ఉన్నాయి. కాగా, ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీపై బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టనుంది. కాగా, ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని బీజేపీ ఎంపీ యోగేంద్ర చందోలియా శనివారంనాడు తెలిపారు. ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం జరుగుతుందని, అనంతరం దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. దాదాపు 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడి ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా సాగించిన ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ ఛీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు కీలక నేతలు ఓటమి చవిచూడగా, మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రం తన సీటును నిలబెట్టుకున్నారు.

## బెంగళూరులో దారుణం.. టోల్‌గేట్ వద్ద అరాచకం!

**బెంగళూరు:** కర్ణాటకలోని బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. టోల్‌గేట్ వద్ద ఓ వ్యక్తిని కారు కొంత దూరం లాకెళ్లి పడేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. కర్ణాటకలోని నెలమంగళలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. టోల్‌బూత్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య వాగ్వాదం జరిగింది. టోల్‌గేట్ వద్ద ఓ కారును మరో కారు ఓవర్ టేక్ చేయడంతో సదరు కారులో? వ్యక్తి.. ముందుకు వచ్చి కారులో ఉన్న వ్యక్తిని ప్రశ్నించారు. దీంతో, టోల్‌బూత్‌లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ముందు కారులో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి ఆవేశంతో రగిలిపోయాడు. ఈ క్రమంలోనే కారు స్టార్ చేసి.. వాగ్వాదానికి దిగిన వ్యక్తి కాలర్ పట్టుకుని కారును ముందుకు నడిపాడు. ఆ తర్వాత కారు ఆ వ్యక్తిని దాదాపు 50 మీటర్ల దూరం కారు ఈడ్చుకెళ్లింది. కొంత దూరం వెళ్లాక అతడిని వదిలిపెట్టడంతో ఆయన కిందపడిపోయాడు. కారు డ్రైవర్ మాత్రం ఆగకుండా వెళ్లిపోయాడు. ఇక, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# స్మార్ట్ సిటీగా నెల్లూరు..
# మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు

నెల్లూరు: నెల్లూరు నగరాన్ని క్లీన్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు నగర అభివృద్ధిపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ(ఆదివారం) నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించారు. నెల్లూరు నగరంలోని 5వ డివిజన్ ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో జిమ్ ఎక్విప్మెంట్‌ను నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు.

**పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం..**

ప్రజల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తూ నెల్లూరు పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేశామని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని పార్కుల్లో మౌలిక వసతులు కల్పించి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. జాకీర్ హుస్సేన్ నగర్ ఎస్వీఆర్ పార్క్‌లో రూ.40 లక్షలతో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు నేడు శ్రీకారం చుట్టామని మంత్రి నారాయణ చెప్పారు. నెల రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి కావాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. అన్ని మున్సిపల్ పాఠశాలల్లో కూడా జిమ్ ఎక్విప్‌మెంట్, క్రీడా పరికరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ అన్నారు. సంతపేట గుంటబడికి విశాలమైన ఆట స్థలం ఉందని క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



**క్రీడలకు ప్రోత్సాహం..**

గత ఐదేళ్లలో పార్కుల్లో ఆట వస్తువులు మూలానపడ్డాయని, వాటిని పునరుద్ధరిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. 30 రోజుల్లోగా జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించామని అన్నారు. కొన్ని ఆట స్థలాల్లో బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. నెల్లూరు నగరంలో 3000 వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నెల్లూరు పార్కుల్లో జిమ్ పరికరాల ఏర్పాటుతో ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు నగరంలోని అన్ని పార్కుల్లో ఉచిత ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుందని మంత్రి నారాయణ చెప్పారు. పిల్లలు, యువత, వృద్ధులతో సహా అన్ని వయస్సుల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు.

# జగన్‌కు మరో బిగ్ షాక్..
# వైసీపీ కీలక నేత అరెస్ట్

**విశాఖపట్నం:** జగన్ హయాంలో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. అడ్డగోలు దోపిడీలు, కబ్జాలకు పాల్పడ్డారు. ఎదురు వచ్చిన వారితో దారుణంగా ప్రవర్తించారు. పోలీసు స్టేషన్లకు వెళ్లాలంటేనే భయపడేవారు. కేసు పెడితే ఎంతగానో హింసించే వారు. ఐదేళ్లలో ఇలాంటి ఘటనలు ఎన్నో రాష్ట్రంలో నమోదయ్యాయి. తప్పును ప్రశ్నించిన బాధితులను ఇన్నాళ్లూ అధికారం అడ్డుపెట్టుకొని వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురిచేశారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగించింది. ఏ ఒక్కరికీ రక్షణ లేకుండా పోయింది. వైసీపీ హయాంలో రోజూ ఏదో ఒక చోట మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరిగిన ఘటనలు ఉన్నాయి. ముక్కు పచ్చలారని చిన్నారులను సైతం కామాంధులు వదల్లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో బాధితులు బయటకు వస్తున్నారు.

**న్యాయం కోసం బాధితుల ఎదురుచూపులు..**

బాధితులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమను బాధపెట్టిన వారికి చట్టం ముందుకు తీసుకు వచ్చి శిక్ష పడేలా చేయాలని కోరుకుంటున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో ఓ బాధితురాలి సమస్య వింటే ప్రతి ఒక్కరికీ కన్నీళ్లు వస్తాయి. వైసీపీ ప్రభుత్వంలో తనకు జరిగిన అన్యాయాన్ని విశాఖపట్నం పోలీసులకు వివరించింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కీచకుడికి బుద్ధి చెప్పారు. వైసీపీకి చెందిన కిచకుడు పెబ్బులి రవికుమార్‌ను విజయవాడలో పోలీసులు అరెస్ట్ చేశారు. 2023లో వరుసకు కూతురైన యువతిని రవికుమార్ గర్భవతి చేశాడు. రవికుమార్‌పై పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. వైసీపీకి చెందిన నాయకుడు కావడంతో ఇప్పటివరకు రవికుమార్ దర్జాగా తిరిగాడు. ఏపీ బీసీ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గత వైసీపీ ప్రభుత్వం నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రవికుమార్ విశాఖపట్నం నుంచి పరారయ్యాడు. విజయవాడలో ఉన్నాడని తెలుసుకుని విశాఖపట్నం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# రైళ్ల పేర్లలో గందరగోళం వల్లే!

**న్యూఢిల్లీ**

న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట ఘటనకు.. రైళ్ల పేర్లలో చోటుచేసుకున్న గందరగోళమే కారణమని భావిస్తున్నారు. ప్లాట్‌ఫాంపైకి రైలు రాకపై మైకులో రైల్వే సిబ్బంది చేసిన ప్రకటనతో ప్రయాణికులు తికమక పడటం వల్లే తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడం, ఈ క్రమంలో శనివారం రాత్రి ప్లాట్ ఫామ్‌ల వద్ద తొక్కిసలాట జరగడం తెలిసిందే. కాగా, ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 18కి చేరింది. వీరిలో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. మరో 12 మంది గాయపడ్డారు. దీనిపై పోలీసులు ఇప్పటికే దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా.. ప్రయాగ్‌రాజ్ స్పెషల్, ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అనే రైళ్ల పేర్ల విషయంలో గందరగోళం తలెత్తడం వల్లే ఘటన జరిగిందని భావిస్తున్నారు. వారు చెబుతున్న వివరాల ప్రకారం.. మహాకుంభమేళాకు వెళ్లేందుకు ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు 16వ నంబరు ప్లాట్‌ఫాంపైకి వస్తోందంటూ రైల్వే సిబ్బంది మైకులో ప్రకటించారు. అయితే అప్పటికే 14వ నంబరు ప్లాట్‌ఫాం పైకి ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ వచ్చి ఉంది. ఆ రైలు ఎక్కాల్సిన ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ఆ ప్లాట్‌ఫాం వద్ద ఉన్నారు. కానీ, సిబ్బంది ప్రకటనతో.. తాము వెళ్లాల్సిన రైలు 16వ ప్లాట్‌ఫాంపైకి వచ్చిందని భావించి ఒక్కసారిగా అక్కడికి పరుగులు తీశారు. దీంతో గందరగోళం చోటుచేసుకొని తొక్కిసలాట జరిగింది. పైగా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన నాలుగు రైళ్లలో మూడింటి రాక ఆలస్యం కావడంతో ప్రయాణికుల రద్దీ పెరిగిందని ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. అయితే రైల్వేశాఖ అధికారులు మాత్రం దీనిని ఖండించారు. కొందరు ప్రయాణికులు 14వ, 15వ ప్లాట్‌ఫాంలపైకి వచ్చేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి దిగుతూ.. కాలుజారి ఇతరులపై పడ్డారని, తొక్కిసలాటకు ఇదే కారణమై ఉంటుందని భావిస్తున్నామని నార్తర్న్ రైల్వే సీపీఆర్‌వో హిమాన్షు



ఉపాధ్యాయ్ తెలిపారు. కాగా, ఘటనపై విచారణకు రైల్వేశాఖ ఇద్దరు అధికారులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. తక్షణమే విచారణ ప్రారంభించిన కమిటీ.. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాల్సిందిగా ఆదేశించింది. మరోవైపు తొక్కిసలాటలో మృతి చెందిన వారి కుటుంబాలకు రైల్వేశాఖ రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. వారితోపాటు తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడ్డవారికి రూ.1 లక్ష చొప్పున ఇవ్వనున్నట్లు పేర్కొంది. తొక్కిసలాట జరిగిన ప్రాంతమంతా చెల్లాచెదురుగా పడిన ప్రయాణికుల వస్తువులతో హృదయ విదారకంగా మారింది. అక్కడ పడిపోయిన ప్రయాణికుల దుస్తులు, చెప్పులు, వాటర్ బాటిళ్లు, బ్యాగులను రైల్వే సిబ్బంది ఆదివారం తొలగించారు.

**ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రి వద్ద విషాద ఛాయలు**

మృతుల కుటుంబీకులతో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఆస్పత్రి వద్ద విషాద ఛాయలు అలముకున్నాయి. పలువురి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వచ్చి తమవారి మృతదేహాలను గుర్తించారు. ఏడేళ్ల తన కూతురికి తలలో మేకు గుచ్చుకొని చనిపోయిందంటూ ఓ తండ్రి విలపించాడు. 12 ఏళ్ల తన కుమారుడి మృతదేహాన్ని చూసి మరో తండ్రి కుప్పకూలాడు. తొక్కిసలాట ఘటనను ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యంగా పేర్కొన్నాయి. ఢిల్లీ రైల్వేస్టేషన్ ఘటన రైల్వేశాఖ వైఫల్యాన్ని, ప్రభుత్వ బాధ్యతా రాహిత్యాన్ని మరోసారి స్పష్టం చేసిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్నప్పుడు రైల్వేస్టేషన్‌లో సరైన సౌకర్యాలు కల్పించాల్సిందని అభిప్రాయపడ్డారు.

## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే

-మొదటిపేజీ తరువాయి



ఓటర్లను చైతన్యపరచాలి. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారు. అలాంటి గెలుపు కోసం కృషి చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే మెరుగ్గా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి నేతలపై ఉందని" చెప్పారు.

## ప్రయాగ్ రాజ్‌కు మంత్రి నారా లోకేశ్.. షెడ్యూల్ ఇదే..

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటించనున్నారు. రేపు (సోమవారం) మహాకుంభమేళాకు మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాగ్ రాజ్‌కు మంత్రి లోకేశ్ చేరుకుంటారు. అనంతరం రోడ్డుమార్గాన పవిత్ర సంగమం వద్ద వెళ్లనున్నారు. అక్కడ కుంభమేళాలో పాల్గొన్ని మంత్రి లోకేశ్ పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయం నుంచి వారణాసికి బయలుదేరుతారు. వారణాసి చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి రాత్రి 8 గంటలకు వారణాసి నుంచి విజయవాడకు విమానంలో బయలుదేరుతారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజబాబు మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



**తాడేపల్లి:** ద్వారకాతిరుమల మండలంలోని సీహెచ్ పోతేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజమోహన్‌రావు(రాజబాబు) మృతిపై ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. రాజబాబు మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజబాబుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రాజబాబు శనివారం రాత్రి మృతి చెందారు. ఇటీవల బాత్‌రూమ్‌లో కాలుజారి పడిపోవడంతో ఆయన ఎడమ కాలికి తీవ్ర గాయమైంది. కొద్దిరోజుల పాటు లక్ష్మీపురంలోని విర్డ్ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన, శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరారు. అక్కడ వైద్యులు వారం రోజుల క్రితం ఆయన కాలికి శస్త్రచికిత్స చేశారు. ఈ నెల 12న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవ్వాల్సి ఉండగా, అదే రోజు ఉదయం 11.30 గంటల సమయంలో ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. అప్పటి నుంచి వైద్యులు ఆయనకు వెంటిలేటర్ సాయంతో వైద్యం చేస్తూ వచ్చారు. పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. రాజబాబు మృతి చెందడంతో మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఇది కార్పొరేట్ల భజన బడ్జెట్... వామపక్షాలు

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, పెత్తందారులకు లాభం చేకూర్చే విధంగా ఉందనీ, ఏమాత్రం ప్రజారంజకంగా లేదని వామపక్ష నేతలు విమర్శించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఆదివారం సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సిపిఐ ప్రాతీయ కార్యదర్శి జనమాల గురవయ్య సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి, సంపన్నులకు రాయితీలు పెంచి సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలనీ, కార్పోరేట్ పన్ను పెంచాలనీ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర హామీ కల్పించాలనీ, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం నిధులు పెంచాలనీ, ఆరోగ్యం, విద్యా రంగాలకు జిడిపిలో మూడు శాతం చొప్పున కేటాయించాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీని పెంచాలన్నారు, ఎస్సీ, ఎస్టీ రంగాలకు, మహిళా సంక్షేమానికీ, స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని సూచించారు. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, దాసరి జనార్ధన్, పెనగడం గురవయ్య, కుమార్, వెలివేంద్రం, సిపిఐ నాయకులు రోడ్డా గోపి, శివకుమార్, న్యూ డెమోక్రసి నాయకులు తాలేటి రామచంద్ర, చందమామల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కబడ్డీ అసోసియేషన్ అడహాక్ కమిటీ సభ్యుల సర్వసభ్య సమావేశం

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా అల్లం ప్రభాకర్ రెడ్డి ఎన్నిక

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 16

హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి ప్రధాన కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అడహాక్ కమిటీ సభ్యులు సభ్యులు ఏ మధు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి స్వాముల రామిరెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగింది. అధ్యక్షులుగా అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా నామా నరసింహారావు,వైస్ ప్రెసిడెంట్లుగా శెట్టి రామచంద్రరావు,రామకోటి, పి.కోటయ్య,కే.లింగయ్య,ఇంద్రారెడ్డి ట్రెజరర్ గా ఎం సైదులు జాయింట్ సెక్రటరీలుగా ఎస్.శ్రీనివాస్ రెడ్డి,టి.రమేష్ బాబు,డి.రాజు, సిహెచ్ మణికుమార్, కే ప్రదీప్ కుమార్ లు మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల అధ్యక్షులు మరియు కార్యదర్శులు 38 మంది పాల్గొని పూర్తి మద్దతు అందజేశారు.నూతన అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న 23 మండలాల అధ్యక్షులు మరియు కార్యదర్శులకు ధన్యవాదములు తెలియజేస్తూ జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా కబడ్డీ క్రీడాకారులను దేశంలో ఉన్నతంగా తీర్చిదిద్దుతామని మరియు ప్రో కబడ్డీ ఆడే విధంగా తీర్చిదిద్దామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జాతీయ క్రీడాకారులు వేనేపల్లి శ్రీనివాసరావు మంగయ్య శంభు లింగం వెంకటరెడ్డి సీనియర్ అడ్వకేట్ బాలకృష్ణ,ఎస్ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# గంగవరంలో హై స్కూల్ ... ఆడపిల్లల చదువుకు వెలుగు...

## పాటురు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి

కోవూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 16:



గంగవరం లో హై స్కూల్ ఏర్పాటు చేయాలని పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మి నరసారెడ్డి కోరారు. ముందుగా కోవూరు మండల విద్యాశాఖ అధికారి రహీం ను కలిసి గంగవరం లో హై స్కూల్ ఏర్పాటుపై చర్చించి తర్వాత కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి విషయం తెలియజేశారు. గ్రామం లో 9, 10 తరగతులు ఏర్పాటు చేస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఎంత మేలు జరుగుతుందన్నారు. ఆడపిల్లలు కోవూరుకు వెళ్లి చదువుకొని రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీ నాలి చేసుకునే పేదలు పిల్లలకు ప్రతిరోజు ఆటో చార్జీలకు డబ్బులు ఇవ్వలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆడపిల్లలు చదువులు మానేస్తున్నారన్నారు. 8 తరగతి వరకు గ్రామంలో పాఠశాల ఉందని కేవలం 9,10 తరగతులు ఏర్పాటు చేస్తే పేదల పిల్లలు బాగా చదువుకుంటారని ఆయన కోరారు. కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సానుకూలంగా స్పందించారు. విద్యాశాఖ కు హై స్కూల్ ప్రపోజల్స్ పంపించాలని ఆదేశించారు.

# బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవా లాల్ 286 జయంతి వేడుకలు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



రాష్ట్ర ముఖ్యమంత్రి వారి నివాసం ఉండవల్లి లో శనివారం గిరిజన బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు. ఈ కార్యక్రమంలో గిరిజన మంత్రి సంధ్యారాణి ,రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.ధారు నాయక్ మరియు తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య పాల్గొనడం జరిగినది. కార్యక్రమం అనంతరం ముఖ్య మంత్రి వర్యులు చంద్రబాబునాయుడు కి రాష్ట్రంలో గిరిజనుల అత్యధిక జనాభా కలిగినటువంటి యానాదులకు ప్రత్యేక రాష్ట్ర యానాది కార్పొరేషన్ కావాలని యానాదులకు మౌలిక సదుపాయాలు కలిగించాలని అలాగే యానాదులను ఆర్థికంగా ఆదుకోవాలని ఆయనకు వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. దానికి ఆయన సానుకూలంగా స్పందించి నేను క్యాబినెట్ లో మరియు అధికారులతో చర్చించి త్వరగా నిర్ణయం తీసుకుంటామని యానాదులకు ఇచ్చిన హామీలన్నీ యానాదులకు నెరవేరుస్తానని అలాగే ఆర్థికంగా అందర్నీ బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్టీ ట్రైకార్ చైర్మన్ బోరగం.శ్రీనివాసులు మరియు రాష్ట్ర కార్యదర్శి మొగలి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ దంపతులకు ఆహ్వానం.



నాగలాపురం -స్వర్ణ సాగరం , ఫిబ్రవరి 16:

నాగలాపురం మండలం సురుటుపల్లిలో వెలసి ఉన్న శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో జరుగు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాజీ ఎమ్మెల్సీ కందేరి.జయచంద్ర నాయుడు దంపతులకు ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రతి ఏటా జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మాజీ ఎమ్మెల్సీ జయచంద్ర నాయుడు కుటుంబం ఉభయదారుగా వ్యవహరించే పల్లకి సేవతోనే ప్రారంభం కావడం విశేషం.ఈ క్రమంలో ఆలయ అర్చకులు ఆదివారం పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరిలోని మాజీ ఎమ్మెల్సీ స్వగృహానికి చేరుకుని కందేరి.జయచంద్ర నాయుడు, కందేరి.విష్ణ కుమారి దంపతులతో పాటు ఆయన తనయులు కందేరి.కళ్యాణ్, చక్రవర్తి లను ఆశీర్వదించి, బ్రహ్మోత్సవాలకు సాదరంగా ఆహ్వానించారు.తన కుటుంబం ఆ పరమేశ్వరునికి సేవచేసే మహద్భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ వెల్లడించారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించండి

నాగలాపురం -స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 16:



నాగలాపురం మండలం సురుటుపల్లిలో వెలసి ఉన్న శ్రీ పల్లికొ ఒడేశ్వరాలయంలో ఈ నెల 18 నుంచి 28 వరకు జరగనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవ ఒతం చేయడానికి అందరు సహకరిం చాలని ఆలయ కార్యనిర్వాహని అధికారి లత విజ్ఞప్తి చేశారు.ఆదివారం శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై పల్లికొండేశ్వరా లయ కార్యనిర్వహణాధికారిని లత కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లత మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బం ది లేకుండా కూలైన్లు, తాగు నీటి వసతి వంటి వసతులు ఏర్పాటు చేశామన్నారు.దాతల సా యం ద్వారా ప్రత్యేక పుష్పాలంకరణలు చేపట్టామన్నారు.అలాగే కూలైన్ల వద్ద తోపులాటలు జరుగకుండా వలంటీర్లను, భారీ పోలీస్ బందోబస్తు మధ్య శివరాత్రి ఏర్పాట్లను నిర్వహించనున్నామని తెలిపారు.

ఆలయ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తప్పవు...ఆలయ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే ఎలాంటి వారిపై అయినా కఠిన చర్యలు తప్పవని ఆలయ ఈవో లత హెచ్చరించారు.మాట్లాడుతూ ఇటీవల గత 4 రోజులు మునుపు ఆలయానికి సంబంధంలేని బయట వ్యక్తులు కొందరు అలయ ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ పై విమర్శలు చేస్తూ సామాజిక మాధ్యదమాల్లో పోస్టులు పెట్టారన్నారు. ఆ పోస్టులు ఆలయ ప్రతిష్టను దిగజార్చే విదంగా ఉందని ఇలాంటి ప్రయత్నాలు చేస్తే ఎంతటి స్థాయి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.ఇటువంటి వారిపై దేవాదాయశాఖ చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొచ్చి వివరణ తీసుకోవాలే గాని ఇలా ఎటువంటి అధారాలు లేకుండా పాస్పోర్ట్ సైజు ఫోటోలు పెట్టి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసి పబ్బం గడుపు కోవాలని చూస్తే మాత్రం ఊరుకోమన్నారు.ఇప్పటికే నాలుగు రోజులు ముందు సోషల్ మీడియాలో ఆలయ సిబ్బందిపై పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేసామని త్వరలో కఠినంగా చర్యలు తీసుకోనున్నామని తెలిపారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# ఆలోచించండి.. ఆచరణలో పెట్టండి




స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

నేటి మేధావి యువత తమ ఆలోచనలకు పదును పెట్టి వాటిని ఆచరణలో పెడితే సమాజానికి దోహదపడే ఎన్నెన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు పురుడు పోసుకుంటాయని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ సూచించారు. పట్టుదలకు తోడు మానసిక పరిపక్వతను సాధిస్తే ప్రపంచం గర్వించేటి మైలురాళ్లను అధిగమిస్తారని కితాబిచ్చారు. స్థానిక తిరుపతి ఐఐటీలో టెడ్-ఎక్స్ ఈవెంట్ ను ఆదివారం నిర్వహించారు. ఉన్నత శిఖరాలు అధిరోహించిన పలువురు టెడ్-ఎక్స్ వేదికగా తమ అనుభవాలను ఐఐటి విద్యార్థులకు విశదీకరించి చెప్పారు. మోటారు బైకింగ్ లో ప్రపంచ రికార్డు సాధించిన ఇరానీ మగువ మారల్ యాజర్లూ యువతకు దిశా నిర్దేశం చేశారు. ఫిజిషియన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ధృవ్ చౌహాన్, ఈఎస్డీఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు పీయూష్ సోమాని తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యాలకే మొదటి ప్రాధాన్యత



హోంమంత్రి అనిత

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. ఆదివారం ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం ఆలయ పరిపాలన భవనంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. శివరాత్రి ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలనీ, అందుకు తగ్గ చొరవ హోంశాఖ తరపున ఉంటుందని హామీ ఇచ్చారు.


# కృష్ణరాయల జయంతి



స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

స్థానిక రాజగోపురం వద్ద శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతిని రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. సందర్భంగా కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కృష్ణదేవరాయలు చూపిన తెగువ, పాలనా దక్షతను చూసి నేటితరం అవలంబించాలని పలువురు కోరారు. రాధా రంగా మిత్రమండలి నియోజకవర్గ అధ్యక్షులు సిద్దులు గారి ప్రసాద్, జనసేన నాయకులు శివ కుమార్, తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేత భూమిని అలాగే ఉంచండి



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

తరాలు మారినా పాడి పరిశ్రమపైనే ఆధారడి జీవిస్తున్న తమకు మేత భూమిని అలాగే ఉంచాలని శ్రీకాళహస్తి మండలంలోని ముద్దు ముడి దళితవాడ ప్రజలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ముద్దుమూడి గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యేని కలిశారు. సర్వే నెంబర్ 51/3లో సుమారు పది ఎకరాల భూమిని ఎన్నో ఏళ్లుగా మేత భూమిగా వినియోగించుకున్నట్టు తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఈ భూమిలో ఐదెకరాలను బెటాలియన్ శిబిరంకు కేటాయించారని తెలియజేశారు. ఆ పట్టాను రద్దుచేసి మేద భూమిని యధాతథంగా ఉంచాలని కోరారు.

# తిరుపతి నగరా డిప్యూటీ మేయర్ కు గజమాలతో ఘనంగా సన్మానం



ఎంఆర్ పల్లి టీడీపీ నాయకులు

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి నగర డిప్యూటీ మేయర్ గా నూతనంగా ఎన్నికైన ఆర్ సి మునికృష్ణ గారికి ఎంఆర్ పల్లి లో టిడిపి నాయకులు ఘనంగా గజమాలతో సన్మానించడం జరిగిందని టి ఎన్ ఎస్ ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలనలో ఉన్నటువంటి డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి గారు తిరుపతి నగర అభివృద్ధి పేరుతో తిరుపతి నగరంలో భూ కబ్జాలకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. నూతనంగా ఎన్నికైన తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ అప్పటి ప్రభుత్వంలో టిడిపి తరఫునుంచి ఒకే ఒక కార్పొరేటర్ గా గెలిచి ఈనాడు తిరుపతి నగర డిప్యూటీ మేయర్ అవడం కష్టానికి ఫలితమేనని వారు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తిరుపతి నగరాని రాష్ట్రంలోనే కాక దేశంలోనే స్మార్ట్ సిటీ నుంచి గ్రేటర్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా నగర డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ గారు చర్యలు తీసుకోవాలని అలాగే ఆయన ఆరోగ్యం గా ఉండాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీడీపీ నగర అధ్యక్షులు చిన్న బాబు,సురసుధాకర్ రెడ్డి,రామకృష్ణ,మధు,ప్రవీణ్,తరుణి, బాల,గుర్రం బాల,కొండారెడ్డి,నాగేంద్ర,శ్రీనివాసులు,చిన్న,లోకేష్,డేనియల్, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు-ఎస్ఐ హరిప్రసాద్



శ్రీ సిటీ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16

వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం శ్రీసిటీ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు... ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెల్మెట్ లేని వాహనాదరులకు అపారద రుసుము విధిస్తూ ఇంకోసారి తప్పనిసరిగా హెల్మెట్ లైసెన్స్ ఉండాలని సూచించారు...ఈ తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహనాదరులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వారికీ ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రయా ణికులు క్షేమంగా వాళ్ళ వాళ్ళ ఇళ్లకు చేరుకోవాలని తెలిపా రు...ఈ తనిఖీల్లో శ్రీసిటీ ఎస్సై హరిప్రసాద్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది ముత్తు, హరిబాబు,సుస్మిత, పాల్గొన్నారు...

# తస్మాత్ జాగ్రత్త

అంతుచిక్కని వ్యాధితో వీధి కుక్కలు

పట్టించుకోని అధికారులు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16



వరదయ్యపాలెం మండల కేంద్రంలో వీధి కుక్కలు అంతు చిక్కని వ్యాధితో ఉన్న ట్లు ఈ దృశ్యాలు కనబడుతున్నాయి.... స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఈ వ్యాధి తో చర్మం పూర్తిగా చూడటానికి కూడా భయపడే విధంగా తయారవ్వ డం తరువాత దగ్గుతో తీవ్ర అనారోగ్యానికి గురై మతిస్థిమితం లేకు ండా తయారవుతు న్నాయని సమాచారం....మతిస్థిమితం కోల్పోయి పిచ్చి కుక్కల్లా తయారై వీధులలో స్వైర విహారం చేసే కొరకు అధికారులు అలసత్వాన్ని ప్రదర్శించకుండా ముందస్తు జాగ్రత్తలు ఎలాంటి హాని జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు....

# హైదరాబాద్ లో జరిగే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభను విజయవంతం చేయాలి





హాలో ఆర్ఎంపి చలో హైదరాబాద్ పోస్టర్ల ను విడుదల చేసిన ఆర్ఎంపి సంఘ నాయకులు

హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఫిబ్రవరి / 16

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ డివిజన్ ఆర్ఎంపి ల సమావేశం ఆదివారం టౌన్ హాల్ నందు హుజూర్ నగర్ డివిజన్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘ ముఖ్యులతో నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్ ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ మాట్లాడుతూ మంగళవారం హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు తెలంగాణ ఆర్ఎంపి పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ బహిరంగ సభకు హుజూర్ నగర్ నియోజకవర్గం లోని ఏడు మండలాల పరిధిలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపును ఇవ్వాలని దశాబ్దాలుగా అనుభవం గల వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి గుర్తింపును సాధించుకొనుటకు ఐకమత్యమే బలమని అన్నారు. దివంగత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మొట్టమొదటిసారిగా ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వపరంగాగుర్తించి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందితో కమిటీని ఏర్పాటు చేసి కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని 2009 సంవత్సరంలోనే 1273 జీవో విడుదల చేసిన అనంతరం 13,000 మంది ఆర్ఎంపీలు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ లలో ప్రభుత్వ పరంగా శిక్షణ పొంది ఉన్నారని మిగిలిన వారు శిక్షణ కొరకు నేటి వరకు ప్రభుత్వ ఉత్తర్వుల కొరకు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 2009 జీవో ప్రకారం ఆరు నెలలు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషిచేసిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మర్చిపోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నమోదు చేస్తున్న అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆర్ఎంపీలపై దాడులను నిలిపివేయాలని అన్నారు. అనంతరం హలో ఆర్.ఎం.పి చలో హైదరాబాద్ పోస్టర్లను పాంప్లెట్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబు, చింతలపాలెం మఠంపల్లి మండలాల ఆర్.ఎం.పి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు షేక్ శంషుద్దీన్ హుజూర్ నగర్ నేరేడుచర్ల పాలకవీడు మండలాల ఆర్ఎంపి సంఘం ప్రధాన కార్యదర్శులు సన్నిధి వెంకటేశ్వర్లు కే లింగయ్య కే జానయ్య బి రామారావు బ్రహ్మం షేక్ మీరా పూల రాజు ఏడుకొండలు అమీనా హనుమంతు గురవయ్య నాగేశ్వరరావు శ్రీనివాస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట విమానాశ్రయంలో నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

పూతలపట్టు అభివృద్ధిపై నారా లోకేష్, ఎమ్మెల్యే మురళీమోహన్ చర్చ

ఐరాల ఫిబ్రవరి 16 స్వర్ణ సాగరం



నెల్లూరు జిల్లా పర్యటన భాగంగా తిరుపతి రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం వద్ద నారా లోకేష్ ని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన శాసనసభ్యులు మురళీమోహన్ ని ఆప్యాయంగా పలకరించారు నారా లోకేష్ . ఈ సందర్భంగా మురళీమోహన్ పూతలపట్టు నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాలలో చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలను లోకేష్ కి వివరించారు. ముఖ్యంగా, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిధుల కేటాయింపు, యువతకు ఉపాధి అవకాశాలు, డిజిటల్ సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ ఎమ్మెల్యే మురళీమోహన్ వినతులను విని రాష్ట్ర ప్రభుత్వ మౌలిక అభివృద్ధి ప్రణాళికలో పూతలపట్టు నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని లోకేష్ స్పష్టం చేశారు.

# వైభవంగా సంకటహర చతుర్థి వ్రతంలో పాల్గొన్న భక్తులు



కాణిపాకం ,ఫిబ్రవరి 16 స్వర్ణసాగరం

వైభవంగా సంకటహర చతుర్థి వ్రతం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నందు ఆస్థాన మండపంలో సంకటహర చతుర్థి వ్రతం వైభవంగా ఉదయం, సాయంత్రం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని వ్రతం నిర్వహించారు, సాయంత్రం వ్రతం అనంతరం స్వామివారు బంగారు రథముపై మాడవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు, భక్తులు స్వామివారి కి కొబ్బరికాయలు కొట్టి హారతులతో స్వామివారికి పూజలు నిర్వహించారు.

# స్వామివారి ఆలయ అభివృద్ధికి విరాళం

విరాళం ఆలయ అధికారులకు అందజేస్తున్న దాతలు

కాణిపాకం, ఫిబ్రవరి 16 స్వర్ణసాగరం



స్వామివారి ఆలయ అభివృద్ధికి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధికి విరాళం – 1,00,000 రూపాయలు, దాత – సునంద దేవి , సత్యసాయి జిల్లా, పుట్టపర్తి వాస్తవ్యులు,శ్రీ స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానానికి విరాళం – 1,00,116 రూపాయలు, దాత శారద భాయ్ , తమిళనాడు, తిరువల్లూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు ఉన్నారు.

# స్వర్ణ భారత్ ప్రాంగణంలో మానవ వనరుల మంత్రి నారా లోకేష్

వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16



మండలంలోని వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఆదివారం రాష్ట్ర మానవ నరుల శాఖామంత్రి నారా లోకేష్ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమని వివాహ రిసెప్షన్లో ముఖ్య అతిథిగాపాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును ప్రత్యేకంగాకలిశారు స్వర్ణ భారత్ ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాలను తిలకించారు.

# స్వర్ణభారత్ ట్రస్టులో అనాధ బాలలతో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16



మండల కేంద్రం స్వర్ణ భారత్ ట్రస్ట్ లో ఆదివారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడు వివాహ రిసెప్షన్ సందర్భంగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా స్వర్ణ భారత్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న అనాధ బాలల వసతి గృహంలోవిద్యార్థులను పలకరించి వారి యోగక్షేమాలను ట్రస్టు ద్వారా అందుతున్న సేవలను తెలుసుకున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణ భారత్ ట్రస్ట్ సేవలుఆదర్శమన్నారు

# "చర్మవ్యాధులపై' అవగాహన అవసరం...డాక్టర్ ఎస్.శ్వేత.



ప్రముఖ చర్మవ్యాధి నిపుణురాలు.

నెల్లూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 16

చర్మవ్యాధులపై అవగాహన అవసరమని డాక్టర్ ఎస్.శ్వేత అన్నారు. ఆదివారం, మాగుంట లేఔట్ లోని శ్వేత ఎస్థెటిక్స్ (బ్రైట్ స్కిన్ క్లినిక్) రెండవ బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చర్మవ్యాధులు వంశపారంపర్యంగా, కాలుష్యం వలన, దెబ్బలు తగలడం వలన కూడా సంక్రమిస్తాయన్నారు. చర్మ వ్యాధివల్ల మానసిక పరిస్థితి ఆందోళనగా మారడమే కాకుండా న్యూనత భావం కూడా ఏర్పడుతుందన్నారు. చర్మ వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. చర్మ వ్యాధులపై అనుమానం కలిగిన వెంటనే వైద్యులు సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోయిందని, చర్మ వ్యాధులను నివారించేందుకు మందులతో పాటు కావలసిన అత్యాధునిక పరికరాలు కూడా వచ్చాయని, ప్రజలు వ్యాధిపై అశ్రద్ధ చేయకుండా నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రేమ్ దీప్ లను శాలువా, పూల మొక్కతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, నంద్యాల మాలిని, శంకర్రావు, శ్రీధర్ రావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 15 మందితో ఇందుకూరుపేట బిజెపి నూతన కమిటీ ఏర్పాటు



చిత్తశుద్ధితో పనిచేస్తామన్న కార్యవర్గం

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16

జిల్లా నేతలు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కైలాసం శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన 15 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. నూతన కమిటీ సభ్యులు తాము పార్టీకి అంకితభావంతో పనిచేసి మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ క్రింద పేర్కొన్న కమిటీ సభ్యుల వివరాలివి...లేబూరు సతీష్ రెడ్డి జనరల్ సెక్రటరీ.నెట్రంబాకం శివప్రసాద్జనరల్ సెక్రెటరీదువ్వూరు రామ్మోహన్ రెడ్డి ఉపాధ్యక్షులుకేతిరెడ్డి అవినాష్ రెడ్డి ఉపాధ్యక్షులునెల్లూరు శ్రీనివాసులు ఉపాధ్యక్షులుఅత్తిపాటి మాధవి ఉపాధ్యక్షురాలుముసలి లక్షమ్మఉపాధ్యక్షురాలుగుమ్మడి పరంధామయ్య ఉపాధ్యక్షులుకృష్ణపట్నం మొగల్లయ్య కార్యదర్శిజిపాకం లలితమ్మ కార్యదర్శిచిల్లకూరు సుదీప్ రెడ్డి కార్యదర్శిచేవూరు కోటేశ్వరమ్మ కార్యదర్శిజిబుడ్డా బత్తిన శ్రీనివాసులు కార్యదర్శిగంపల సుజాత కార్యదర్శివి ప్రసాద్ కోశాధికారిమండల బిజెపి కమిటీ అన్ని వర్గాలకు మహిళలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ నియామకాలు జరిగాయిమొత్తం మీద ఇందుకూరుపేటలో బిజెపి అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి రాకతో బిజెపికి పూర్వ వైభవం చేకూరనుంది

# ఏపీ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర యూత్ ఇన్చార్జిగా కల్లూరు మల్లికార్జున్



స్వర్ణ సాగరం వరదయ్యపాలెం ఫిబ్రవరి16

,వరదయ్యపాలెం మండలం,గోవర్ధనపురం కు చెందిన కల్లూరు మల్లికార్జున్ ని ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం స్టేట్ యూత్ ఇన్చార్జిగా,బాధ్యతలు అప్పచెప్పుతూ దేవాంగ సమాజం అభివృద్ధికి కృషి చేయాలని కోరడమైనది. సీనియర్ సిపిఐ రాష్ట్ర నాయకుడు కల్లూరు కమలాకర్ కుమారుడు,అఖిల భారత యువజన సమాఖ్య తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులుగా,సిపిఐ సత్యవేడు నియోజకవర్గం జాయింట్ సెక్రటరీగా సేవలు అందించిన అనుభవం ఉంది.ఇతని సేవలు దేవాంగ యువతకు అవసరం అని భావించి రాష్ట్ర దేవాంగ యూత్ ఇంచార్జి గా స్టేట్ కో ఆర్డినేటర్ బొప్పన తిలక్ బాబు ప్రకటించారు.ఈ సందర్భంగా కో కన్వినర్ జక్కుల శివానందం మల్లికార్జున్ ను ఘనంగా సత్కరించారు.దేవాంగ సమాజంతో పాటు,సమ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని కన్వినర్ గుత్తిత్యాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంచార్జి పీవీ రమేష్, కాట్న భాస్కర్ బాబు,కొంపల ఈశ్వరయ్య,కాట్న కుమార్, ఉమ్మిటి రవి,పొన్నేరి జెషుబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురి అయిన నందనం ప్రయాణికుల నిలయం

నాగలాపురం -స్వర్ణ సాగరం ,ఫిబ్రవరి 16:

నాగలాపురం మండలం నందనం గ్రామానికి చెందిన ప్రయాణికుల నిలయం స్థానికుల చేతుల్లో ఆక్రమణకు గురై ప్రయాణికులు నిలవడానికి నీడలేని దుస్థితి నెలకొంది.నందనం గ్రామం పుత్తూరు -ఊతుకోట ప్రధాన రహదారి నుండి సుమారు 2 కిలో మీటర్ దూరంలో నెలకొని ఉండటం,దానికి తోడు ఈ 2 కిలోమీటర్ దారిలో ఎలాంటి గృహాలు, మానవ సంచారం తక్కువ ఉన్న ప్రదేశం, పూర్తిగా పొలాలు ఉండటాన్ని బట్టి ఈ గ్రామానికి సంబంధించి ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన ప్రయాణికుల నిలయం అతి ప్రాముఖ్యమైనదిగా ఏర్పాటు చేసుకున్నారు.ఈ నేపథ్యంలో సర్వేనెంబర్ 253 లో 0.82 సెంట్లు విస్తీర్ణంలో రోడ్డు పోరంబోకు ప్రాంతం కావడంతో



ప్రయాణికుల నిలయాన్ని అనేక సంవత్సరాలకు పూర్వమే గ్రామ పెద్దల చేత ఏర్పాటు చేయడమైనది. అయితే ప్రస్తుతం ఈ ప్రయాణికుల నిలయం స్థానికుల ఆక్రమణకు గురై సొంత అంగళ్ళని ఏర్పాటు చేసుకొని దానితో విడిచిపెట్టక ఏకంగా ప్రయాణికుల నిలయాన్ని కూడా ఆక్రమించి పూర్తిగా వంటచేరుకులతో నింపి దాన్ని వాడుకుంటున్న పరిస్థితి.ప్రయాణికులు ఎలాంటి వాతావరణంలో అక్కడ దిగిన తలదాచుకోవడానికి మాత్రం స్థలం లేదని వాపోతున్నారు.కనుక సంబంధిత అధికారులు స్పందించి ప్రయాణికుల నిలయాన్ని ఆక్రమణదారులను వద్ద నుండి ప్రయాణికుల నిలయాన్ని విడిపించి ప్రయాణికులకు సౌకర్యార్థంగా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించండి - పెండింగ్ క్లెయిమ్ లు పరిష్కరించండి

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16

ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈ నెల 23. 24 తేదీల్లో రెండు రోజుల పాటు తిరుపతిలో జరగనున్నాయి. ఈ మహాసభల బైరాగి పట్టెడ లో గల గంధమనేని శివయ్య భవన్ లో జరుగుతాయని యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములు ఏఐటీయూసీ నియోజకవర్గం కార్యదర్శి వైయస్ మణి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు రెండు రోజులపాటు తిరుపతిలో ఈనెల 23.24 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభలలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాలు రాబోయే కాలంలో చేపట్టవలసిన ఆందోళన కార్యక్రమాలు రూపకల్పన జరుగుతుందని అలాగే నూతన సమితి ఏర్పాటు కూడా జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మొన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టంలోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడు కున్నారని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని అందువల్ల భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైము లు పరిష్కారానికి నోచు కోకుండా ఉంటుందని అందు కోసం ఈ మహాసభలలో కూట మి ప్రభుత్వం ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని పెండింగ్ క్లైములు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మికులకు పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని అలాగే చాలా ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే తక్షణమే వారికి అంది ఇవ్వాలని అలాగే తిరుపతి పరిసర ప్రాంతాలలో భవన నిర్మాణ కార్మిక సెంటర్లలో వారు రెస్ట్ తీసుకోవడానికి రెస్ట్ రూములు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని 55 సంవత్సరములు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 5 వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇలాంటి భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలో చర్చించి జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మిక సంఘంజిల్లా మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కార్తీక్ సిపిఐ సీనియర్ నాయకులు మురళి ఏఐవైఎఫ్ మండల నాయకులు భాను. బిల్డింగ్ వర్క్ నాయకులు సెల్వం రాజేష్ మోహన్ అమ్ములు హరి తదితరులు పాల్గొన్నారు.



# "భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామానికి విస్తరించాలి"""

నూతన కమిటీ ఏర్పాటు సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు' వంశీధర్ రెడ్డి'

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16



భారతీయ జనతా పార్టీని మండలంలో గ్రామ గ్రామానికి విస్తరించి బలోపేతం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్ వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కోమలిక గ్రామంలో చేవూరు వెంకట్రావు నివాసంలో నిర్వహించిన నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీముందుకు పోవడాన్ని గుర్తు చేశారు. దేశమంతుట సుపరిపాలన కు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులను అభినందించారు. మండల బిజెపి అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి మండల బిజెపి నూతన కమిటీ సభ్యులను పేరుపేరునా అభినందించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నేతలు పి సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు దువ్వు రాధాకృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి దువ్వూరు పరశురాం సీనియర్ నాయకులు మారు బోయిన శ్రీనివాసులు చిరమన జనార్ధన రెడ్డి తో పాటుసిహెచ్ గాంధీ సతీష్ రెడ్డి ఎన్ శివప్రసాద్ వి ప్రసాద్ డి రామ్మోహన్ రెడ్డి కే అవినాష్ రెడ్డి ఎన్ శ్రీనివాసులు మాధవి లచ్చమ్మ జి పరంధామయ్య కే మొ మొగలయ్య పి లలితమ్మ సందీప్ రెడ్డి సిహెచ్ కోటేశ్వరమ్మ బి శ్రీనివాసులు జి సుజాత రామలింగయ్య స్వామి జి రఘురాం రెడ్డి ఎస్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రోతలను అలరించిన కవి సమ్మేళనం

నెల్లూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 16



కర్నూలులో టీజీ వెంకటేష్ ఆడిటోరియంలో నిర్వహించిన నవ్యాంధ్రరచయిత్రుల సంఘం 7వ వార్షికోత్సవం శ్రోతలను ఆకట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా నరసం రాష్ట్ర కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ సమాజంలో సాహిత్యం స్త్రీల సమానత్వం కోసం ఎలా ఉపయోగ పడుతుందో చెప్పారు.ముఖ్యంగా యువతను మార్చడానికి, స్త్రీలపై ప్రస్తుతం జరుగుతున్న అత్యాచారాలను ఖండించాలని అన్నారు.ఈ సమావేశంలో మాజీ యం.పి టి.జి వెంకటేష్,యం.యల్.ఏ గౌతు చరితా రెడ్డి, రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ ,ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరి , కృష్ణా జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జి.వి. పూర్ణచందు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్య క్రమాన్ని నరసం కర్నూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.విసుబ్బలక్ష్మి,దండెబోయిన పార్వతి నిర్వహించారు.దాదాపు వందమంది రచయిత్రులు కవి సమ్మేళనం లో పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం





స్వర్ణ సాగరం సత్యవేడు ఫిబ్రవరి 16

సత్యవేడు మండలం నందు జనసేన పార్టీ ఏడు మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి ప్రజా సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతూ జనసేన పార్టీ ఆవిర్భావ నుంచి కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను కలుపుకుంటూ ముందుకు వెళుతూ కష్టపడ్డా కార్యకర్తకి నియోజవర్గ స్థాయిలో ఉన్నటువంటి పదవులు గాని నామినేట్ పోస్టుల్లో జెండా మోసే ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత కల్పించాలి ఈ విషయంపై పార్టీ అధిష్టానం దృష్టి కూడా తీసుకెళ్తామని ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. అలాగే సత్య వేడు మండలం జనసేన నాయకులు, బాలరాయల్, మాట్లాడుతూ ప్రతి జనసేన కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి పై జనసేన జెండా ఎగిరే విధంగా కృషి చేస్తూ అందరం కలిసికట్టుగా ఐక్యమత్యంగా కలిసి పార్టీని గ్రామస్థాయి నుంచి మండల నియోజకవర్గ స్థాయిలో బలంగా ముందుకు తీసుకెళ్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అందరిని కలిసి ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు. తాగూర్. వెంకటేశ్వర్లు. సుబ్రమణ్యం. విజయ్ కుమార్. రాఘవేంద్ర బాబు, రమేష్, శేఖర్, రెడ్డి శేఖర్, దాము, సత్య రాయల్, రాజేష్, డీ.ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు

# శాలివాహన సంక్షేమ భవనం పై కుమ్మర్లు అందరికీ హక్కు

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 16

కుమ్మర్ల ఆర్థిక,వస్తు,శ్రమ సహాయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించుకున్న నెల్లూరులోని శాలివాహన సంక్షేమ భవనం జిల్లాలోని కుమ్మర్ల యొక్క అందరి హక్కు అని శాలివాహన భవన పరిరక్షణ కమిటీ అధ్యక్షులు తుమ్మలపల్లి మధుసూదన రావుపేర్కొన్నారు. జనవరిలో నూతనంగా నియమించబడ్డ కమిటీ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పెళ్లూరు మధు సూదన్ రావు మాట్లాడుతూ పూర్వపు కమిటీ సుమారు పది సంవత్సరాలుగా,జిల్లా లోని కుమ్మర్లకు ఏవిధంగానూ ఉపయోగపడలేదన్నారు.బైలా ప్రకారం సర్వసభ్య సమావేశాలు నిర్వహించవలసి ఉన్న వాటిని సక్రమంగా నిర్వహించలేదు అన్నారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో కొత్త వారికి చోటు కల్పిస్తూ నూతన కమిటీలను ఎన్నుకోక పోగా పది సంవత్సరాలలో జరిగిన ఎన్నో ఆర్థిక అవకతవకలకు వివరణ ఇవ్వలేదన్నారు.కుమ్మర కులస్థులను దూరంగా పెడుతూ,అక్కడకు వెళ్లిన కులస్థులను దుర్భాషలాడుతూ తరిమేస్తూ,కమిటీ సభ్యులకు సైతం లెక్కలు చెప్పలేదన్నారు. శాలివాహనా భవనాన్ని కొంతమంది దాతలు వారి స్వంత ఆస్తి లాగా భావిస్తున్న సమయంలో,జిల్లా లోని కుమ్మర్లు,కులపెద్దలు అందరూ కలిసి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి అవినీతి ఒంటెద్దు పోకడల కమిటీని రద్దు చేసి కొత్త-పాత కలయికలో నూతన కమిటీని వేయటం అందరికీ తెలిసిన విషయమే అన్నారు.తదనంతరం ఆ కమిటీ,జిల్లా లోని కుమ్మరులందరికి హక్కులు కల్పిస్తూ రూపొందించిన నూతన బైలా ను రిజిష్టర్ చేయించటం,ఆతరువాత జనవరి 26,2025 తేదీన ఆ నూతన కమిటీ సభ్యులచే ఖర్చులకు దూరంగా, స్థానిక శాలివాహన భవనంలోనే ప్రమాణ స్వీకారం చేయటం జరిగిందన్నారు.భవన పరిరక్షణ కమిటీ అధ్యక్షులు తుమ్మలపల్లి మధుసూదన రావుపేర్కొన్నారు. అలాగే ఈ శాలివాహన సంక్షేమ భవనం యొక్క లీజుదారుని యొక్క లీజును కూడా రద్దు చేశామని,జిల్లా లోని కుమ్మర్లు అందరూ కూడా వివిధ రాయితీలతో ఏసీ మండపాన్ని, వంద శాతం రాయితీతో నాన్ ఏసీ మండపాన్ని వివిధ కార్య క్రమాలకు వాడుకునే హక్కులను కల్పిస్తూ మరొక కొత్త లీజుదారుణ్ని ఈ మధ్యనే ఎన్నుకోవటం జరిగిందన్నారు .నూతన కమిటీ ఏర్పడ్డాక కార్తీకమాసంలో జిల్లాలోని కులస్థులతో కార్తీకమాస వనభోజనాలు నిర్వహించామని, అలాగే రాబోవు మార్చి 13 వ తేదీన కుమ్మర్ల ఆడపడుచు ,సంస్కృతం నుండి తెలుగు లోనికి రామాయణాన్ని అనువది ంచి తెలుగు ప్రజలకు అందించిన కవయిత్రి శ్రీ శ్రీ శ్రీ ఆతుకూరి మొల్లమాంబ జయంతిని కూడా నిర్వహిస్తా మన్నారు.ఆ కార్యక్రమానికి జిల్లా లోని కులబంధువులు అందరూ తప్పక హాజరు కావాలని భవన పరిరక్షణ కమిటీ కార్యదర్శి పెళ్లూరు సుమన్ ప్రజాపతి తెలిపారు.ఈ పత్రికా సమావేశంలో కోశాధికారి కోట రఘురామయ్య,ఉపాధ్యక్షులు సత్రవాడ వడివేలు,బెజవాడ ఆదిశేషయ్య,అల్లూరు రఘురామయ్య,గొట్టం శ్రీరాములు, ఈదూరు మధు,పొదలకూరు వెంకటసుబ్బయ్య,చీకుర్తి ప్రసాద్ ప్రజాపతి,సహ కార్యదర్శులు పొన్నగంటి పణేష్ ప్రజాపతి, గద్దమడుగు రమేష్ ప్రజాపతి, మర్లపల్లి శ్రీనాథ్,సుబ్రహ్మణ్యం, గూడూరు వెంకటేశ్వర్లు,కావలి సుబ్బయ్య ప్రజాపతి,చిల్లకూరు నాగరాజు ప్రజాపతి, సౌందర్యరాజా ప్రజాపతి,ఆలూరు వెంకటశేషయ్య, పిట్లూరు కృష్ణయ్య మరియు కులబంధువులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

వాకాడు సీ.ఐ హుస్సేన్ బాషా

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 16

శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ కొరకే కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ బాషా పేర్కొన్నారు.కోట మండలం శ్యామ సుందర పురం కాలనీలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వాకాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ హుస్సేన్ బాషా ఆధ్వర్యంలో కోట ఎస్సై పవన్ కుమార్,వాకాడు ఎస్సై నాగబాబు, చిట్టమూరు ఎస్సై బల్లరామయ్య,లు వారి పోలీసు సిబ్బందిచే ఆదివారం వేకువ జామున 5 గంటల నుండి కాలనిలో ఆకస్మికంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.కాలనీలో ప్రతి ఇంట్లో సోదాలు నిర్వహించి వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి కోట పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాలనీలో అక్రమ మద్యం,గంజాయి, మత్తు పదార్థాలు వంటి విక్రయాలపై ఆరా తీశారు.సైబర్ నేరగాళ్ల మోసాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీ.ఐ హుస్సేన్ భాష మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కార్డెన్ సెర్చ్ కార్యక్రమంను నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కార్డన్ సెర్చ్ ద్వారా తెలుస్తుందని అన్నారు.అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.వాహనాల సంబందించిన అన్ని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్,పొల్యూషన్ కలిగి ఉండాలి.మీ గ్రామంలో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని, తద్వారా వెంటనే చర్యలు చేపడతామన్నారు.తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. కాలనీలోని యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, విద్యపై శ్రద్ధ పెట్టి మంచి ఉన్నత స్థాయిలకు ఎదగాలని,యువతకు సి.ఐ హుస్సేన్ భాషా అవగాహన కల్పించారు.ఈ కార్డెన్ సెర్చ్ కార్యక్రమంలో కోట,వాకాడు, చిట్టమూరు మండలాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# "పేదల బడ్జెట్ కాదు,ఇది కార్పొరేట్ల బడ్జెట్, వామ పక్ష నాయకులు.

గూడూరు ఫిబ్రవరి 16, కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్ "పేదల బడ్జెట్ కాదని ు ఇది కార్పొరేట్ల బడ్జెట్" అని సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఏ విధంగా ఏమాత్రం ఉపయోగపడేగా లేదని సి.పి.ఎం. పార్టీ శాఖ కార్యదర్శి జోగి.శివకుమార్, సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్.ప్రభాకర్, సి.పి.ఎం. సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి, సి.పి.ఐ నాయకులు ఎస్.కె.కాలేషా తీవ్రంగా విమర్శించడం జరిగింది. తిరుపతి జిల్లా గూడూరు మాయాబజారు లోని సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జోగి.శివకుమార్ అధ్యక్షతన జరిగింది.నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొదటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్యాయం చేస్తూనే ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి కూడా ఈ బడ్జెట్ పై మాట్లాడకపోవడం అత్యంత దారుణమని వారు అన్నారు. రైతులకు ఏమాత్రం సబ్సిడీ లేకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా 'ఇన్ పుట్' కల్పించకపోవడం దారుణమని, అలాగే ఖనిజ సంపద కార్పొరేట్లకు అప్పగించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం చేయడం జరిగిందని, ఉపాధి హామీని నీరుగారుస్తున్నారని, ఈ బడ్జెట్ పై కరపత్రాలు వేయించి ప్రజల్లోకి తీసుకెళ్ళి, చైతన్య పరచడంతో పాటు ఈ నెల 20వ తేదీ గురువారం నాడు గూడూరు పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరుగుతుందని, ప్రజాసంఘాలు, అభిమానులు,సానుభూతి పరులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏకగ్రీవంగా రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాలు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం.నాయకులు బి.వి. రమణయ్య,ఎస్.సురేష్, పుట్టా శంకరయ్య, పామంజి మణి,బి. చంద్రయ్య,ఆర్.శ్రీనివాసులు గుర్రం రమణయ్య, అడపాల ప్రసాద్, సీ.పి.ఐ.నాయకులు జి.శశికుమార్, ఏంబేటి చంద్రయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# బెల్టు షాపులు ఎత్తేయాలని మహిళాలు నిరసన,

మద్యం షాపు యజమానులే 'బెల్ట్ దందా'కు తెరలేపారు,

మామూళ్ల మత్తులో పోలీసు,ఎక్సైజ్ అధికారులు,

గూడూరు, ఫిబ్రవరి16 బాలాయపల్లి మండలంలోని నిండలి గ్రామంలో మద్యం బెల్ట్ షాపు ఎత్తేయాలని ఆదివారం నిండలి గ్రామ మహిళాలు సచివాలయం వద్ద నిరసన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం షాప్ యజమానులే 'బెల్ట్ దందా'కు తెరలేపారన్నారు.అధిక లాభాలు గడించేం దుకు బెల్టుషాపుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకొని గ్రామాల్లో మూడు మద్యం బెల్ట్ షాపులున్నాయని తెలిపారు.మద్యం బెల్ట్ షాపులు వల్ల సాయంత్రమైతే తాగి వచ్చి తమపై గొడవకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి తీసుకెళ్లిన పట్టించుకోలేదని తెలిపారు.మా గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తే ప్రాణాలు తీసుకోవలసిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.సచివాలయం సిబ్బందికి చెప్పిన మాకెందు. కులేని పట్టి పట్టినట్టు వ్యవహరిస్తున్నార న్నారు.బెల్ట్ షాపు తొలగించకపోతే మండల కేంద్రంలో నిరసనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామనిచెప్పారు.సంబంధిత అధికారులు బెల్ట్ షాపులు తొలగించకపోతే ఊరుకునేది లేదని చెప్పారు.భారతీయ జనతా పార్టీ బాలాయపల్లి మండలం మాజీ మండలాధ్యక్షులు కొండూరు వెంకట సుధాకర్ రాజు మాట్లాడుతూ బాలాయపల్లి మండలంలో నిండలి గ్రామం లో పాటు అనేక గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం సేసాలను విక్రయిస్తున్నారు . గ్రామాలలో స్వేచ్ఛగా మద్యం సీసాలు అమ్ముతుంటే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు . గ్రామంలోని నాయకుల అండతో ఈ వ్యాపారం చేస్తున్నారు అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం సంబంధిత అధికారులు గ్రామాలకు వెళ్లి విచారించి మద్యం బెల్టు షాపులు లేకుండా చేసి మహిళల కష్టాలను, బాధలను తొలగిస్తారని అదేవిధంగా కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వంగా ముందుకు తీసుకెళ్తారని కోరారు. ఈ నిరసనకు మరాశి వెంకటయ్య మహిళలు పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16

మండలంలోని పల్లిపాడు లోని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో ఆదివారంసర్వమత ప్రార్థనలు జరిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు, అనంతరం ఆశ్రమ స్థలదాత పొణకాకనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు పొణకాకనకమ్మ యొక్క జీవిత విశేషాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ప్రసన్న



నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16

మాజీ మంత్రి కోవూరు మాజీ శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరు పప్పుల వీధిలోని పాండురంగ అన్నదాన సమాజంలో విడవలూరు మండలం రామతీర్థం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గ్రంధి సుబ్బారావు కుమారుడు సాయి రేవంత్ కుమార్ యశస్విని సాయి అఖిల వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ప్రసన్న తో పాటు విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కే నవీన్ రెడ్డి కోవూరు మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ముప్పవరపు వివాహ రిసెప్షన్ వేడుకల్లో మంత్రి ఆనం



నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16

మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనుమడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణంలో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి . ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి యం వెంకయ్య నాయుడుగారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# లోకేష్ కు శివరాత్రి ఆహ్వానం



స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాల్సిందిగా రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఈవో బాపిరెడ్డి ఆహ్వానం పలికారు. మంత్రి లోకేష్ ఆదివారం నెల్లూరు పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోగా ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, ముక్కంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ నారాయణస్వామికి గో పూజ మహా నైవేద్యం





**సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 16:**

సి యస్ పురం మండలంలోని మిట్టపాలెంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శ్రీనారాయణస్వామికి అత్యంత ప్రీతికరమైన రోజు ఆదివారం కావడంతో శ్రీ నారాయణ స్వామిని దర్శించుకొనుటకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణస్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించారు శ్రీ నారాయణస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీ మంకాల వెంకట ప్రసాదు శర్మ స్వామివారి మూల విరాట్ ను వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. గోపూజ మందిరంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి భక్తులు మహా నైవేద్యంతో గుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు అనంతరం అర్చకులు భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి నారాయణస్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమంను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, టిడిపి నాయకులు మిరియం లక్ష్మీనారాయణ, బైసాని మధుసూదన్ కండక్టర్, భక్తులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్**

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 16.**

రైతులకు పెట్టుబడి సాయం కింద వచ్చే విడతల వారి పీఎం కిసాన్ డబ్బులు పడాలంటే తప్పనిసరిగా ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఉండవలెనని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. వ్యవసాయ రంగంలో అన్నదాతల సంక్షేమం, సాగు పెట్టుబడి సాయం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకాలు అర్హులకు మాత్రమే అందేలా వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరించినందుకు రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కేంద్రం జారీ చేస్తుంది, ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు పొలం ఉన్నటువంటి ప్రతి రైతు మీ సమీపంలోని రైతు సేవ కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు రైతులు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్ లింకు అయిన ఫోను నెంబర్ ఉన్న ఫోను తీసుకొని రైతు సేవ కేంద్రానికి వెళ్లాలని తెలిపారు రైతు సేవ కేంద్ర సిబ్బంది రైతుల సమక్షంలోనే ఈ విశిష్ట సంఖ్య కోసం కంప్యూటర్లో నమోదు చేస్తారని తెలిపారు నిర్దేశిత పోర్టల్ లో రైతు భూమి వివరాలు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వివరాలు నమోదు చేస్తారు. ఈ నమోదు పూర్తి కాగానే రైతుల మొబైల్ కు ఓటిపి వస్తుంది ఈ ఓటిపిని రైతు సేవ కేంద్ర సిబ్బందికి తెలియజేస్తే నమోదు ప్రక్రియ పూర్తి అయి రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని మీ ఫోన్ కు మెసేజ్ వస్తుందని తెలిపారు. రైతులకు జారీ చేసే ఈ ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా ప్రభుత్వ పథకాలు అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, వ్యవసాయ పరికరాల రాయితీ, పంట నష్టపరిహారము పెట్టుబడి మరియు ఎరువుల రాయితీ, కనీస మద్దతు ధర పంట రుణాలు పొందే ప్రక్రియ ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు వర్తిస్తాయని తెలిపారు, తప్పనిసరిగా పొలం ఉన్నటువంటి రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.



# చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో 500 కుటుంబాలు చేరికలు



**వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీలోకి భారీ చేరికలు**

**చిలకం మధుసూదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు**

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 16:**

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని 9 వార్డు లింగశెట్టి పాల్యంకు సంబంధించి 9 వ వార్డు ఇంచార్జ్ కొండ దుర్గమ్మ,పట్టణ అధ్యక్షులు అడ్డగిరి శ్యామ్ కుమార్ ల ఆధ్వర్యంలో 500 కుటుంబాలు చేరారు. చేరిన వారి పేర్లు చుక్కలూరు నారప్ప లక్ష్మీదేవి రవి బాలరాజు సూరప్ప సుధాకర్ లింగమయ్య నారాయణ స్వామి శంకర దుర్గేష్ సాకే నాగేంద్ర బండి ప్రభు బాబు ఉప్పలపాడు నారాయణప్ప అనిల్ కుమార్ నారాయణస్వామి సోమశేఖర్ నాగేంద్ర కుమార్ లింగమయ్య మహేష్ పెద్ద పోతులయ్య రామలక్ష్మి గురుప్రసాద్ పోతులయ్య పుష్ప హేమంత్ కళావతి నంద నారాయణ లక్ష్మణ్ అంజి పాపన్న శ్రీనివాసులు గౌతమ్ మురళి రాము ఓబులేషు రవి, బొగ్గ పకీరప్ప అనిల్ నాగరాజు జిల్లా శివ నంద్యాల శంకర నరేంద్ర విజయ్ కుమార్ మరియు తదితరులు వీరందరికీ చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చి ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతలకు అనుకూలంగా పని చేసి జనసేన పార్టీకి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.

# హాకీ టోర్నమెంట్లో జిల్లా జట్టు ప్రథమ స్థానం రావాలి



**షిరిడి సాయి బాబా సేవ సమితి అధ్యక్షులు వీరనారాయణ**

ధర్మవరం, గుంటూరులో జరుగుతున్న సీనియర్ హాకీ టోర్నమెంట్లో శ్రీ సత్యసాయి జిల్లా జట్టు ప్రథమ స్థానం రావాలని షిరిడి సాయి బాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో జరుగుతున్న శ్రీ సత్యసాయి జిల్లా సీనియర్ హాకీ ఎంపికలో పాల్గొంటున్న హాకీ క్రీడాకారులను వీరనారాయణ గౌరవ మర్యాద పుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ హాకీ క్రీడలు ధర్మవరంలో ఎంతో మంచి గుర్తింపు తెచ్చిందని తెలిపారు. గత సంవత్సరం ధర్మవరంలో జరిగిన సీనియర్ టోర్నమెంట్లో జిల్లా జట్టు ద్వితీయ స్థానం రావడం సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

**విద్యుత్ ఈఈ మాకినేని హరిబాబు**

**ఒంగోలు, స్వర్ణ సాగరం,16:**

డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 18 వ తేదీన ఒంగోలు డివిజన్ ఆఫీస్ నందు విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు ఈ ఈ మాకినేని హరిబాబు తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉన్న వినియోగదారులకు విజయవాడ ఆధ్వర్యంలో ఎపిసిపిడిసిఎల్ విద్యుత్ అవగాహన సదస్సు ఉదయం 10 గంటల నుండి 01.30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ అధికారులు ఈ అదాలత్ లో పాల్గొంటారని చెప్పారు. ఒంగోలు, నాగులుప్పలపాడు, కొత్తపట్నం, మద్దిపాడు, టంగుటూరు, సంతనూతలపాడు మండలాల పరిధిలోని వినియోగదారుల ఫిర్యాదులను రాతపూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్ పూర్తి అడ్రస్ తో తమ సమస్యను పరిష్కరించుకోవాలని ఈ ఈ మాకినేని హరిబాబు తెలిపారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# నూతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం అందించిన హనుమంతేగౌడ్



**గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16**

గుడిబండ మండలంలోని చిగతుర్పి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి అదే గ్రామానికి చెంది బెంగళూరులో స్థిరపడిన హనుమంతేగౌడ్ 50వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా హనుమంత గౌడ్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు దశలవారీగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణప్ప,రంగప్ప, భోజరాజు, తిమ్మన్న, ప్రకాష్, పిజె క్రిష్ణమూర్తి, నింగయ్య, హనుమంతరాయప్ప, మంజునాథ్, లక్ష్మీనరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళా, కాశీ తీర్థయాత్రలలో మన్నేపల్లి కార్తీక్ మిత్ర బృందం



**సి యస్ పురం స్వర్ణసాగరం, ఫిబ్రవరి 16.**

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాలో సి యస్ పురం పట్టణమునకు చెందిన మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ మిత్రబృందం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం తీర్థయాత్ర చేపట్టి రాములవోరు స్వామి జన్మస్థలమైన అయోధ్యలో శ్రీరామాలయంలో రామయ్య సన్నిధిలో స్వామివార్లను కాశీలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించి తీర్థయాత్రలు చేపట్టారు.

# ఘనంగా మైలార లింగేశ్వర స్వామి ధోణీపూజ



**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16**

మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామంలో శ్రీ మైలార లింగేశ్వర స్వామి దేవాలయం నందు ధోణీపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైలార లింగేశ్వర స్వామికి అభిషేకం, అర్చనలతో పాటు విశేష పూజలు నిర్వహించారు. అనంతరంగౌరవయ్యలు దేవాలయ ప్రాంగణంలో స్వామివారి ప్రసాదంతో ధోణీపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసి కురువ, మాదారి కురువ సోదర సోదరీమణులతో పాటు గ్రామ ప్రజలు స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.విచ్చేసిన భక్తులకు కురువ సోదరులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు దేవాలయ అర్చకులు గంగాధర్, దేవాలయ యజమాని నటరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాన్ని అందజేశారు.

# ఉప్పర్ల హట్టి లో నీటి సమస్య తీర్చండి మహాప్రభో

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 16:** మండల పరిధిలోని హేమావతి గ్రామ పంచాయతీ నిద్రగట్ట రోడ్డు లో ఉన్న ఉప్పర్ల హట్టి నందు నీటి సమస్యతో మహిళలు రోడ్డెక్కిన పరిస్థితి సంఘటన చోటుచేసుకుంది. ఎన్నోసార్లు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి మన పంచాయతీ పర్యటన కు వచ్చినప్పుడు ఎక్కడ త్రాగునీటి సమస్య అనేది ఉండకూడదని సూచించిన కూడా అధికారులు నిర్లక్ష్య వైఖరిని చూపుతున్నారని వారు వాపోయారు. నిద్ర గట్ట రోడ్డులో గ్రామస్తులంతా కలిసి రోడ్డుపై కాలి బిందెలతో బైఠాయించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోర్లు తవ్వించడం లేక మోటారు పంపు తేవడం లేక బోరు బావికి విద్యుత్ మరమ్మత్తు సాకుతోనే గత ఆరు నెలలుగా నీటి సమస్య ను ఎదుర్కొంటున్నామని, ఎన్నోసార్లు పంచాయితీ అధికారులను ప్రజాప్రతినిధులను వేడుకొన్న కనికరించని పరిస్థితి నెలకొందని బాధితులు వాపోతున్నారు. దగ్గర్లోనే రాబోవు హేమావతి హేటంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నీళ్లు అత్యవసర పరిస్థితిని కనీసం త్రాగడానికి కూడా నీళ్లు లేక రైతుల బోరు బావిలో చుట్టూ తిరుగుతున్నామని, అలానే కొన్ని వీధులలో విద్యుత్ దీపాలు లేక విష పురుగులు కాటు వేయడం ప్రాణాంతక పరిస్థితుల్లో ఉన్నామని విద్యుత్ దీపాలు అమర్చాలని వారు విన్నవించారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే అధికారుల కార్యాలను గ్రామస్తులందరూ కలిసి ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవిందమ్మ సిద్ధ లింగమ్మ శివమ్మ యశోదమ్మ జ్యోతి గౌరమ్మ గిరిజమ్మ వేణుగోపాల్ ధ్రువ సర్జ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలలో పాల్గొన్న బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి



**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 16:** కురిచేడు మండలం, గంగదోనకొండ గ్రామములో వైయస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ కన్వీనర్ యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య తమ్ముడు, శ్రీను వివాహం సందర్భంగా ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,దర్శి నియోజకర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, యంపిటీసీలు కానాల శివారెడ్డి, వెంకట నర్సయ్య, సర్పంచ్ లు ఆసుపల్లి చెన్నారెడ్డి, సాధం నాసరయ్య, సోమవరపు ఏసుబాబు, జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ అద్యక్షులు మేరువ సుబ్బారెడ్డి, మాజీ ఏయంసీ వైస్ చైర్మన్ కండె గంగయ్య యాదవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు ఊట్ల వెంకటేశ్వర్లు, నాయకులు కాకర్ల కృష్ణారెడ్డి, షేక్ సైదా, అందె సుబ్బారెడ్డి, పాతకోట వెంకటరెడ్డి, బొరిగొర్ల గోవిందు, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, నారు శ్రీనివాసులరెడ్డి, పెండేల గురునాధం, మండల సోషల్ మీడియా ప్రచార కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్, తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి




**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 16:** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు జరగబోయే అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆఫీసు నందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ హెచ్ భాష, సిఐటియు సీనియర్ నాయకులు, జెవి రమణ సిఐటియు మండల కన్వీనర్, టీ అయ్యుబుఖాన్, ఎల్. ఆదినారాయణ కో కన్వీనర్స్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చులు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, పెన్షన్స్ సౌకర్యాన్ని వర్తింపజేయాలని, మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని, అర్హులైన హెల్పర్స్ కు వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని మొదలగు ప్రధానమైన డిమాండ్ల పరిష్కారానికి నేడు జరగబోయే సిడిపిఓ ఆఫీస్ వద్ద ధర్నాకు అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునివ్వడం జరిగినది.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 16:**



ధర్మవరం పట్టణములోని ఆర్డిఓ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయం లలో ప్రభుత్వ, కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న"ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం" రెవెన్యూ డివిజన్ ప్రజలు, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం మారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో గల ప్రజలు తమ సమస్యలను ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం లో ప్రతి సోమవారం పరిష్కరించుకునే అవకాశం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు తప్పక హాజరు అవుతారని, ఏ సమస్యను నైనా విచారణ చేపట్టి, ప్రకటించిన షెడ్యూల్ తేదీలలో న్యాయ పరిష్కారం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని 40 వార్డులలో గల సమస్యలను కూడా మున్సిపల్ అధికారులు సిబ్బంది ద్వారా త్వరితగతిన విచారణ చేపట్టి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# స్కూల్ కాంప్లెక్స్ బలోపేతంతో విద్యావ్యవస్థకు ఎంతో మేలు.

**స్వర్ణసాగరం, కోవూరు, ఫిబ్రవరి 16:**



స్కూల్ కాంప్లెక్స్ బలోపేతంతో విద్యావ్యవస్థ పటిష్టతకుఎంతో మేలు జరుగుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణపర్తి వెంకటేశ్వర్లు నాయుడుతెలిపారు. కోవూరు మండలంలోని పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్సమావేశం శనివారం విజయవంతంగా జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంకాంప్లెక్స్ లో ప్రస్తుతం ఆన్లైన్ విధానంలో టీవీలు, ప్రత్యేక ఉపకరణాలతో అత్యుత్తమ ఉపాధ్యాయులు బోధించే పాఠాలు అందరి విద్యార్థులకు అందుతాయన్నారు. మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నూతన పద్ధతుల్ని నేర్చుకొని విద్యార్థులకు మేలు జరిగేలాచేయాలన్నారు. రీసోర్సు పర్సన్లు పర్వత రెడ్డి జనార్దన్ రెడ్డి, శ్రీదేవి, బత్తల శ్రీనివాసులు,ఉపాధ్యాయులకు సులువుగా బోధన విధానాలపై వివరించారు.

# పాటూరు వసతిగృహంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్

**కోవూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 16:**



కోవూరు మండలంలోని పాటూరు ఎస్సీ సంక్షేమవసతిగృహ ంలోస్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛదివస్ కార్యక్రమం జరిగి ంది. వసతిగృహ సంక్షేమా ధికారి నాగరాజు ఆధ్వర్యంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు పర్వతరెడ్డి జనార్ధన్రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ భీమతాటివెంకటరమణయ్య, పీసీ ఛైర్మన్ వెంకటేష్, దివ్యాంగుల సంక్షేమసంఘం రాష్ట్ర నాయకులువల్లీబాషాలు ముఖ్యఅతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులకు పరిశుభ్రతపై వివరించారు.

# నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.



కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 16,** :ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరంలోని స్కావెంజర్స్ కాలనీలో జరుగుతున్న పారిశుద్ధ్య, సుందరీకరణ పనులను ఆదివారం మధ్యాహ్నం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరాన్ని సుందరంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇటీవల వార్డుల్లో తనిఖీల్లో భాగంగా స్కావెంజర్స్ కాలని పరిశీలించాలని అన్నారు. అక్కడి ప్రజల వద్ద సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్ని ఇండ్లకు అందమైన చిత్రాలని వేయిస్తున్నామని అన్నారు. అలాగే డ్రెయినేజీ కాలువలు సరిగా లేవని, త్రాగునీరు సకాలంలో సరఫరా చేయించాలని కోరారని అన్నారు. డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. స్కావెంజర్స్ కాలని ని ఒక అందమైన కాలనీగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అలాగే నగరంలో కూడా పలు ప్రాంతాల్లో సుందరీకరణ పనులు చేస్తున్నామని, ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తున్నామని అన్నారు. తాము చేసే పనులకు ప్రజలు కూడా సహకరిస్తే నగరాన్ని మరింత సుందరంగా, పరిశుభ్రంగా మార్చేందుకు వీలుంటుందని అన్నారు. ప్రజల సహకారంతో స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని అన్నారు. కమిషనర్ వెంట డి.ఈ. రాజు, తదితరులు ఉన్నారు.

# పట్టుభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి...

టిడిపి నాయకులుమాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు పిలుపునిచ్చారు....



**నిజాంపట్నం:- ఫిబ్రవరి 16. ( ):-** ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీ, టీడీపీ నాయకులు మోపిదేవి వెంకటరమణారావు కోరారు.ఆదివారం నిజాంపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ ప్రస్థానంలో ఎంతో రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి, ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేయడంతో పాటు నాయకత్వ లక్షణాలతో ప్రజాసేవ చేస్తున్న ఆలపాటి విజయం ఎంతో అవసరమన్నారు.పట్టభద్రులు, అనుబంధ సంస్థ నాయకులు అందరూ ఆలపాటి విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అయన వెంట ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ప్రసాదం వాసుదేవా, మరక శ్రీనివాసరావు, నర్రా నాగేశ్వరరావు, కన్నా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ మార్కండేయులు, నాయుడు వెంకటేశ్వరరావు, కన్నా భూ శంకర్, తదితరులు ఉన్నారు.

# వాకర్స్ హెల్త్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గుండెజబ్బులు- తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కార్యక్రమం,



**గూడూరు,., ఫిబ్రవరి 16,** తిరుపతి జిల్లా గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ (బొల్లినేని) హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగరాజు చే స్టేడియంలోని వాకర్స్ అందరికీ గుండెజబ్బుల జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గుండె నొప్పి వచ్చినపుడు చాతి మీద ఎలా ప్రెస్ చెయ్యాలి ఎంత సేపు చేయాలి అనేది (సి పి ఆర్) డెమో ద్వారా చూపించారు. డైట్ ఎలా తీసుకోవాలి, ఎలాంటి ఆయిల్ వాడాలి, ప్రతి రోజూ వాకింగ్ చాలా అవసరమని మరియు శరీరానికి వ్యాయామం రోజూ చేయడం ద్వారా గుండె నొప్పి కొంతవరకు నివారించవచ్చు అని చెప్పారు. వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయని డాక్టర్ సలహా మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకొని నివారించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమణయ్య , కే.వి.హాస్పిటల్ డాక్టర్ త్రివిక్రమ్ , డాక్టర్ ప్రకాష్ మరియు వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగూరు రాజేంద్రప్రసాద్, వసంత్, శర్మ, నిమ్మకాయల రవి, సేగు వెంకటేశ్వర్లు, భాషా, బొడ్డు కృష్ణయ్య , సురేష్, టీచర్ ఈతముక్కల రమణయ్య, రాజేంద్ర, రిటైర్డ్ ఆర్.ఐ దాసు, వాకర్స్ అందరూ కూడా పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం, పర్యావరణ పరిశుభ్రత పరిరక్షించుకుందాం.బీజేపీ జిల్లా నేత బోలా శీను.



**మనుబోలు,.., ఫిబ్రవరి 16,** సినిమా సూటింగ్ల కోసం, పర్సనల్ ప్రాబ్లమ్స్ కోసం చెట్లను నరకడం మంచిది కాదు, దానికోసం స్టేడియం లు ఉన్నాయి కదండీ.వీలైతే ప్రతి ఎక్సలెంట్ మొమెంట్ కి, ప్రతి సక్సెస్ కీ ఒక చెట్టును నాటండి అంతే గానీ చెట్లను నరకడం ఏంటండీ.అని బిజెపి జిల్లా నేత బోలా శ్రీనివాసులు ప్రశ్నించారు.మీరే చెట్లను నాటమని చెప్పాలి గానీ, మరి,.ఎడారి సినిమాలు మనకేందుకండి, ఎడారి సినిమాలు ఎడారి లో తీసుకోండి.మీరు చెట్లను నాటకపోయిన పర్లేదు, చెట్లను తొలగించకండి దయచేసి....... పరిశిరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ అందరూ అందరి బాధ్యతగా మొక్కలు నాటడం.. ప్రజలందరూ పరిశుభ్రమైన పరిశుభ్రమైన వాతావరణం లో ఉండాలని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ ణి పరిరక్షించుకుందాం.. బోలా శీను బీజేపీ జిల్లా నేత కోరారు.



# సాయిపల్లవికి ముద్దు పెట్టిన అభిమాని.. బాషా రేంజ్ ఎలివేషన్

కథానాయిక సాయిపల్లవి ఎంచుకునే కథలు వేటికవే విభిన్నంగా ఉంటాయి. ఏవి పడితే అవి చేసుకుంటూ పోకుండా ప్రాధాన్యమున్న పాత్రల్ని మాత్రమే చేసుకుంటూ వస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల తండేల్ సినిమా చేసింది. ఇందులో మరోసారి తన నటనతో కట్టిపడేసింది. ఇప్పటికే ఈ మూవీ వంద కోట్ల క్లబ్‌లో చేరింది.

సెల్ఫీ దిగాక..

ఇకపోతే తండేల్ ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ఓ ఈవెంట్‌లో జరిగిన చిన్న సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విడుదలకు ముందు జరిగిన తండేల్ జాతర ఈవెంట్‌లో ఓ మహిళా అభిమాని ఎలాగోలా సాయిపల్లవిని చేరుకుంది. తనతో సెల్ఫీ దిగిన అమ్మాయి హీరోయిన్ షేక్‌హ్యాండ్ ఇచ్చింది. దీంతో తెగ సంతోషపడిపోయిన ఆమె సాయిపల్లవి చేతికి ముద్దు పెట్టింది. ఈ వీడియో ఆలస్యంగా వెలుగులోకి రాగా సోషల్ మీడియాలో వైరలవుతోంది. బాషా సినిమాలో రజనీకాంత్ మాణిక్ బాషాగా మారిన సమయంలో తన అనుచరులంతా కూడా ఆయన చేతిని ముద్దాడుతుంటారు. ఆ సీన్‌తో సాయిపల్లవి క్లిప్‌ను పోలుస్తూ బుజ్జితల్లికి బాషా రేంజ్ ఎలివేషన్ ఇస్తున్నారు. ఇకపోతే సాయిపల్లవి ప్రస్తుతం రామాయణ సినిమాలో నటిస్తోంది. ఇందులో రణ్‌బీర్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు.

# ఛావా' సినిమా చూసి కన్నీళ్లతో ప్రేక్షకులు

బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ రష్మిక జోడీగా నటించిన చిత్రం 'ఛావా'.. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో ఆయన భార్యగా, మహారాణి యేసుబాయిగా రష్మిక మందన్న నటించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 14న విడుదలైన ఈ మూవీ కేవలం రెండు రోజుల్లోనే రూ. 86 కోట్లు రాబట్టింది. 1689 సమయంలో మొఘల్ చక్రవర్తి ఔరం గజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ రాజ్యాన్ని కాపాడుకోవడానికి వారు చూపిన ధైర్యసాహసాలను కళ్ళకు కట్టినట్లు దర్శకుడు చూపారు. ముఖ్యంగా క్లైమాక్స్ సీన్స్ చూసిన ప్రేక్షకుల కంటతడి పెట్టుకుంటున్నారు. చాలా ఎమోషనల్‌గా తమ అభిప్రాయాన్ని సోషల్‌మీడియా వేదికగా పంచుకుంటున్నారు. మూవీ చూసిన వారిలో ఎక్కువ భాగం కన్నీళ్లతోనే బయటకు వస్తున్నారు. థియేటర్‌లోనే శంభాజీ మహారాజ్‌ను గుర్తు చేసుకుంటూ కేకలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.





# బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ చేరుకున్న 'తండేల్'.. నాగచైతన్యకు ఫస్ట్ సినిమా

తండేల్ సినిమా మరో అరుదైన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేసింది. నాగచైతన్య, సాయిపల్లవి నటించిన ఈ చిత్రాన్ని చందు మొండేటి తెరకెక్కించారు. గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మించారు. ముఖ్యంగా దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించిన తండేల్ సినిమా 100 కోట్ల క్లబ్‌లో చేరింది. నాగ చైతన్య కెరీర్‌లో వంద కోట్ల మొదటి చిత్రంగా నిలిచింది. తండేల్ సినిమా కేవలం 10 రోజుల్లోనే రూ. 100 కోట్ల గ్రాస్ దాటింది. ఇదే విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఫిబ్రవరి 7న థియేటర్లలో రిలీజ్ అయిన తండేల్.. మొదటి రోజు నుంచే కలెక్షన్ల స్పీడ్ చూపింది. ఈ చిత్రం %ఎణ% వెర్షన్ సినిమా విడుదలైన మొదటి రోజే లీక్ అయింది. పైరసీ ఆందోళనలు పెద్ద ఎత్తున తలెత్తాయి. అయితే అలాంటి అవాంతరాలని కూడా దాటుకొని వందకోట్ల క్లబ్‌లో చేరడం మామూలు విషయం కాదు. ఓవర్సీస్‌లో 1 మిలియన్ దాటింది. ఈ చిత్రం డొమస్టిక్ మార్కెట్లో అద్భుతంగా రాణించడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్‌కు లాభదాయకమైన వెంచర్ అయ్యింది. ఇప్పటికే బ్రేక్‌ఈవెన్ అయి లాభాలు తెచ్చిపెట్టింది. పద్నాలుగు నెలలు పాకిస్తాన్ జైలులో మగ్గిపోయిన 22 మంది మత్స్యకారుల వలస జీవితం ఇతివృత్తంగా తెరకెక్కించిన 'తండేల్' చిత్రానికి ప్రేక్షకులు క్యూ కట్టేశారు.. శ్రీకాకుళం,విజయనగరం , తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన మత్స్యకారులు పాక్ నుంచి ఎలా విడుదలయ్యారనే అంశాన్ని ఉన్నది ఉన్నట్లు సినిమాలో చూపలేదని వారు వాపోయిన విషయం తెలిసిందే.